S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక  తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 339 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 22 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



# ₹ 904 కోట్లతో
# రాజధాని గ్రామాల్లో అభివృద్ధి

సీఆర్డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

గ్రామ, వార్డు సచివాలయాల్లో 2,778 పోస్టుల భర్తీ

పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులకు గ్రీన్ సిగ్నల్

చింతూరు హాస్పిటల్‌ను వంద పడకలకు అప్ గ్రేడ్

చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ

20 అంశాలపై మూడు గంటల పాటు చర్చ

మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం

వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ...నాలా చట్టానికి ఆమోదం

కేబినేట్ వివరాలు వెల్లడించిన యంత్రి పార్థసారథి

**నంబర్ వన్-అమరావతి:** మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లికింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం

మిగతా 5 లో

## అర్హులెవ్వరికీ పెన్షన్ రద్దు కాదు

సీఎం చంద్రబాబు

5




5

## ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

అడ్డగోలుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిక

ఎమ్మెల్యేలతో మాట్లాడే బాధ్యత మంత్రులకు అప్పగింత

## పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం

విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం



## మేడారంలో 40కోట్లతో స్మృతివనం

మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి



3




## జస్టిస్ సదర్శన్‌రెడ్డి నామినేషన్

ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, రాహుల్ గాంధీ, ఖర్గే

**నంబర్ వన్- న్యూఢిల్లీ :** విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా

మిగతా 4 లో



కాళేశ్వరంపై వాడీవేడిగా

## వాదనలు

▪ విచారించిన హైకోర్టు

2



2

జర్నలిస్టుల భూములపై

## సుప్రీం తుది తీర్పు

గత తీర్పుపై రివ్యూ తిరస్కరణ

**హైదరాబాద్, ఆగస్ట్ 21:** హైడ్రా దాడితో నగరంలో భారీ విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం నుండి బయటపడింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదను ధృవకీరించి సకాలంలో స్పందించింది. దీంతో కోట్ల విఉలువైన ప్రభుత్వ భూమిని కాపాడగలిగారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో పార్కులతో పాటు రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఔట్‌లో 4 పార్కులుండగా దాదాపు 8,500 గజాలుగా ఉన్న రెండు పార్కులు కబ్జాకు గురయ్యాయి. అలాగే 5 వేల గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది. వీటికి తోడు.. 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఇలా మొత్తం 16000 గజాల స్థలాన్ని హైడ్రా కబ్జా చెర నుంచి కాపాడింది. దీని విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుందని అంచనా. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్‌ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది. ఇదే అదనుగా ఈ లేఔట్ ప్రకారం జీహెచ్ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

మిగతా 2 లో



## హైడ్రా.. కొరడా

రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి సేఫ్

- 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- అక్రమంగా వెలిసిన హెూటల్ షెడ్డు తొలగింపు
- కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి
- కబ్జాదారులపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని వెల్లడి

## రాష్ట్రాల ఆదాయాన్ని తగ్గించొద్దు

వార్షికాదాయాన్ని 14శాతానికి పెంచాలి

లేకుంటే ప్రజలకు సంక్షేమం ఇవ్వలేం

జీఎస్టీ సమావేశంలో డిప్యూటీ సీఎం

**న్యూ ఢిల్లీ, ఆగస్టు 21:** జీఎస్టీ రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా రక్షించే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లేకుంటే పేద, మధ్యతరగతి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రజల కోసం చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతింటాయని హెచ్చరించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌నేతృత్వంలో జీఎస్టీ కౌన్సిల్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో



# ఆపరేషన్ హైడ్రా.. 400 కోట్ల ప్రభుత్వ భూమి సేఫ్

మొదటి పేజీ తరువాయి

దీనిపై క్షేత్రస్థాయిలో విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు- సూచిస్తూ బోర్డులు కూడా పెట్టారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు- చేశారు. కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు- హైడ్రా అధికారులు తెలిపారు. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్‌కు ఎదురుగా సుమారు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి.. అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి పొందుతున్నాడని జూబ్లీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండింటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయం పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్‌ను నిర్మించి అద్దె వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్‌ఎంసీ నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ యజమానులకు తెలియకుండా తర్వాత



ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్‌సీ ల్యాండ్ అయితే ప్రభుత్వానికి చెందుతుందని.. మధ్యలో జైహింద్‌రెడ్డిది ఎలా అవుతుందని ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది. అలాగే దీనిపై చర్యలకు కూడా ఉపక్రమించనుంది. హైడ్రా చర్యను లే ఔట్ యజమానులు అభినందించారు.

# దక్షిణాది రాష్ట్రాల ఆదాయాన్ని తగ్గించొద్దు

మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం మాట్లాడారు. జీఎస్టీ ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వృద్ధి రేటులో లోటును పూరించడానికి, రాష్ట్రాలు స్థిరంగా వృద్ధిని సాధించేందుకు మొదటి 5 సంవత్సరాలపాటు జీఎస్టీ పరిహారం అందించే విధానం అమలులోకి వచ్చిందని వివరించారు. అయితే, ఇప్పటి వరకు 14శాతం వృద్ధి స్థిరపడలేదని, ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9శాతం మధ్యలోనే ఉందని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి దక్షిణ రాష్ట్రాలు దేశ ఆదాయాలకు గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, జాతీయ ఆదాయంలో వాటి వాటాకు తగిన విధంగా నిధుల పంపిణీ జరగడం లేదని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలలో భాగంగా రేట్ రేషనలైజేషన్ ప్రతిపాదనకు మద్దతు తెలిపినా, దానికి సరైన పరిహార యంత్రాంగం ఉండాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందుకు ప్రస్తుతం అమలులో ఉన్న పరిహార సెస్సు కొనసాగించి, ఆ మొత్తాన్ని పూర్తిగా ఆయా రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించారు. లేకపోతే, పరిహార సెస్సును రద్దు చేసి,




సిగరెట్లు, మద్యం, విలాస వస్తువుల వంటి 'సిన్' లేదా లగ్జరీ ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు ప్రస్తుత స్థాయికి పెంచి, అదనంగా లభించే ఆదాయాన్ని రాష్ట్రాలకు కేటాయించాలన్నారు. దీనివల్ల సాధారణ పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గడంతో పాటు పేద, మధ్యతరగతి సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగించగలదని పేర్కొన్నారు.

## ఒక్క ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలు ఇటీవలే కాలంలో సర్వసాధారణమైపోయాయి. రైళ్లలో అందించే ఫుడ్ నాణ్యతకు మొదలు, టాయిలెట్స్‌లో నీళ్ల కొరత వరకూ ఏటా పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. అయితే, రైళ్లలోని టాయిలెట్స్, వాష్ బేసిన్‌లలో నీళ్లు రావట్లేదని 2022-23లో ఏకంగా లక్షకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. అందులో దాదాపు 34 శాతం కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో 2022-23 ఏడాదిలోనే రైళ్లలోని టాయిలెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లు లేవట్లేదంటూ దాదాపు 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. అందులో 33,937 కేసులను సకాలంలో పరిష్కరించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కాగ్ పార్లమెంట్‌కు బుధవారం అందించింది.

## ఏసీబీ వలలో చిక్కిన ఆర్మూర్ ఎంవీఐ

### రూ.25 వేలు తీసుకుంటుండగా పట్టివేత


**నిజామాబాద్,ఆగస్ట్21:** ఆర్మూర్ ఎంవీఐ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. వాహనానికి సంబంధించి చెక్‌లిస్ట్‌లో క్లియరెన్స్ కోసం ఎంవీఐ గుర్రం వివేకానంద రెడ్డి ఓ వ్యక్తి నుంచి రూ.25 వేలు డిమాండ్ చేశారు. సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం 16 మందితో కూడిన బృందం ఆర్మూర్ ఎంవిఐ కార్యాలయం చుట్టుపక్కల నిఘా ఉంచారు. ఫైళ్లు పెండింగ్ ఉన్న సదరు వ్యక్తి ఎం వి ఐ అధికారి అసిస్టెంట్. తిరుపతి వాహనం యజమానికి 25వేలు అందించాడు. అధికారి అసిస్టెంట్ ఎంవీఐకి లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. గతంలో ఏవైనా అవకతవకలు జరిగాయని పరిశీలించిన తర్వాత ఎంవిఐ అధికారి ఇంట్లో, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. అధికారుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

### విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్

### ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?

### చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు





**హైదరాబాద్, ఆగస్టు 21:** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయవాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి? అని హైకోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.



## లొంగిపోయిన మావో అగ్రనేతలు

**హైదరాబాద్, ఆగస్ట్ 21:** మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు. వంవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో ఉన్నారు. 1986 ఆగస్టులో టీ-ఎల్ఎన్ చలం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు. చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా గురువారం లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం అని సీపీ తెలిపారు. మావోలు జనజీవితంలోకి రావాలని, హింసను వీడాలని అన్నారు.

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

### అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం



**హైదరాబాద్, ఆగస్ట్ 21:** ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను సైతం పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధరించనున్నట్టు- ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

### గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21 :** తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్‌ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్‌ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు-కు వెళ్లలేరంటూ వాదిం చారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్‌ఎలులు, ఐఎఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు.అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

## కర్ణాటకకు చెందిన కుటుంబం ఆత్మహత్య

**హైదరాబాద్,ఆగస్ట్21:** హైదరాబాద్‌లో దారుణం చోటు- చేసుకుంది. మియాపూర్‌లో ఐదుగురు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. అనుమానాస్పద స్థితిలో ఉన్న మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా స్థానికులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకున్నట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతులను కర్ణాటక గుల్బర్గా జిల్లా సేడం మండలం రంజోలికి చెందిన లక్ష్మయ్య (60), వెంకట(55), అనిల్ (32), కవిత (24)గా గుర్తించారు. వీరితోపాటు- ఓ రెండేళ్ల చిన్నారి కూడా మృతి చెందినట్లు- పోలీసులు చెబుతున్నారు. శవాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్‌కు పంపారు.



# నాపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

**కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా**

**సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ**



**హైదరాబాద్, ఆగస్ట్ 21:** సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ-వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ-ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు- అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు- మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎళ్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటానని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

# మేడారంలో 40కోట్లతో స్మృతివనం

**మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి**



**హైదరాబాద్, ఆగస్ట్ 21:** మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలియచేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ చరిత్ర, వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు. 13వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. దీనితో పాటు అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటక శాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ- సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పనులను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచా యితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.



# ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

**రైతుకు బండి సంజయ్సమాధానం చెప్పాలి**

**మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్**

**కరీంనగర్, ఆగస్ట్ 21:** తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. యూరియా సరఫరా కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, కేంద్రం చుట్టూ తిరిగినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇక్కడున్న కేంద్రమంత్రులు కూడా పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల వారికున్న నిబద్ధత ఇదేనా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ఎరువుల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమతి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

**ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు**

మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు.

# జాతీయ రహదారిపై ఎమ్మెల్యే అనుచరుల హల్‌చల్

**బెల్లంపల్లి, ఆగస్టు 21:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని కెమికల్ ఏరియా జాతీయ రహదారిపై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పీఏలు, క్యాడర్ హల్‌చల్ చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేస్తూ, చిందులు వేస్తూ కేరింతలు కొట్టారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ పీఏ రామకృష్ణ, డ్రైవర్ మోసిన్, శేఖర్, పీఏ గడ్డం ప్రసాద్, రామకృష్ణ, ఎమ్మెల్యే సన్నిహితుడు రమేష్, యూత్ నాయకుడు శ్యామ్ రోడ్డుపై చిందులు వేశారు. అటువైపుగా వెళ్తున్న వాహన చోదకులు, ప్రజలు భయభ్రాంతులకు గురై ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మత్తులో చిందులు వేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జల్సాలు చేసుకోవాలి కానీ ఇలా బహిరంగంగా చిందులు వేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# మీకు పలుకుబడి ఉంటే యూరియా తెప్పించండి

**కేంద్రంతో మాట్లాడి రైతుల గోస తీర్చండి**

**కాంగ్రెస్‌పై విషప్రచారం మానండి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి తుమ్మల సవాల్**



**హైదరాబాద్, ఆగస్టు 21:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడం లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం యూరియాను దిగుమతి చేసుకోలేకపోతున్నదని వెల్లడించారు. యూరియాను దాచుకుని తాము ఏం చేసుకుంటామని ప్రశ్నించారు. పదేపదే రాంచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. యూరియాపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాంచందర్‌రావు యూరియా తెప్పించాలని కోరారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నామన్నారు. కేంద్రం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలని చెప్పారు. అత్యవసరాన్ని గుర్తించి యూరియాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలుకావొద్దని సూచించారు. తనను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చని చెప్పారు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు ఇస్తున్నానని వెల్లడించారు. రాంచందర్‌రావు అంటే తనకు గౌరవం ఉందని, అబద్ధాలు చెప్పి బీజేపీని బాగుచేయాలంటే సాధ్యం కాదన్నారు. రైతులపై రాజకీయాలు చేసి పార్టీని పెంచుకోలేరని వెల్లడించారు. రాంచందర్‌రావు వాస్తవాలు ఒప్పుకోవాలని హితవుపలికారు.

# ఇండియా కూటమి తీరు దారుణం

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21:** లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మద్దతు ఎవరడిగారని నిలదీశారు. చైనా, ఉక్రెయిన్ నుంచి రావాల్సిన యూరియా కొంత ఆలస్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా అడగపోయినా యూరియా ఇస్తామని తెలియజేశారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీ

**మరోమారు రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ):** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు- చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు- గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు- తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు- ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీ-ఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

# ఉప ఎన్నిక వస్తే ఎదుర్కొంటా:తెల్లం

**భద్రాచలం,ఆగస్ట్21 :** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సిద్ధమైట్లు తెలుస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకున్న స్పీకర్.. 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలుస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. జూలై 25వ తేదీన విచారణ చేసిన న్యాయస్థానం మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు సూచించింది. ఇక, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరోసారి చర్చనీయాంశం అయింది. తాజాగా, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇస్తారని అంశంపై చర్చ కొసాగుతుండగా.. ఈ అంశంపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ.. తనకు ఎటువంటి నోటీసులు రాలేదన్నారు. భద్రాచలంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగానే ఉన్నాను.. అటువంటి పరిస్థితి వస్తుందని అనుకోవటం లేదని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎంతో అభివృద్ధి చేస్తున్నాను అని ఎమ్మెల్యే వెంకట్రావ్ పేర్కొన్నారు.

## సంపాదకీయం




# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ధి పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ది లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.



# ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్‌రెడ్డి నామినేషన్

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21:** విపక్ష ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్ర నేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతిక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ఢిల్లీ సిఎం రేఖాగుప్తాకు జడ్ ప్లస్ భద్రత

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21 :** ఢిల్లీ సిఎం రేఖాగుప్తాపై దాడితో పరిణామాలు వేగంగా మారాయి. ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను మార్చడంతో పాటు సిఎం రేఖకు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించారు. ఈ క్రమంలో దిల్లీ నూతన పోలీస్ కమిషనర్‌గా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ శశి భూషణ్ కుమార్ సింగ్ స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. సీఎం రేఖా గుప్తాపై దాడి జరిగిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. గోల్చా ప్రస్తుతం దిల్లీ జైళ్ల డీజీగా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతుందని హోంశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న 'జన్ సున్వాయ్'లో రేఖా గుప్తాపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు.. పత్రాలను అందిస్తూ సీఎంపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని గుజ రాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన ఆటో డ్రైవర్ సకారియా రాజేశ్‌భాయ్ ఖిమ్జీభాయ్(41)గా గుర్తించారు. నింది తుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. దిల్లీలోని వీధి కుక్కలను తరలిస్తున్నారనే కోపంతోనే తాను ఈ దాడికి పాల్పడినట్లు నిందితుడు పోలీసులకు చెప్పినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆమె అధికారిక నివాసం, క్యాంప్ కార్యాలయంలో కూడా పారామిలిటరీ బలగాలకు చెందిన విఐపి సెక్యూరిటీ గ్రూప్(విఎస్‌జి) భద్రత క ల్పించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఢిల్లీ ముఖ్యమంత్రి భద్రత బాధ్యతలను సిఆర్‌పిఎఫ్ తీసుకుంది. ఆమెకు జెడ్ కేటగిరి భద్రత కల్పించారు. ఇప్పుడు ఆమెకు 24 గంటల పొడవునా పాతిక మంది సిఆర్‌పిఎఫ్ కమాండోలు భద్రత కల్పిస్తున్నారు. సిఆర్‌పిఎఫ్ అస్సాం సిఎం హిమంత బిశ్వ శర్మ, పశ్చి మ బెంగాల్, సిక్కిం, బీహార్, కర్ణాటక గవర్నర్లు వంటి హైప్రొఫైల్ వ్యక్తులకు కూడా భద్రత కల్పిస్తోంది. ఇది లావుండగా 26వ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. దీనికి సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శా ఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గోల్చా ప్రస్తుతం తీహార్ జైలు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఆయన గతంలో ఢిల్లీ పోలీస్ డిసిపి, జాయింట్ సిపిగా కూడా పనిచేశారు. ఆయన ఎస్‌బికె సింగ్ స్థానంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

### బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం

### విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటు-వంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటు-వంటి చర్చ లేకుండానే ఆన్‌లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు- తెలిపారు. అయితే విపక్షాల తీరును స్పీకర్ ఓంబిర్లా తప్పు పట్టారు. చర్చలకు అవకాశం లేకుండా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు



# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

### విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, ఆగస్టు21:** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. గురువారం రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# రూ.904 కోట్లతో రాజధాని గ్రామాల్లో అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార భాషా సంఘం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పునకు ఆమోదం తెలిపింది.జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీకి ఆమోదం తెలపగా.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది..కేబినెట్ నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని.. దీని ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడ నుందని

వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నా యని పేర్కొన్నారు. ఇక, వ్యవసాయ భూమిని వ్యవసా యేతర అవసరాల కోసం మార్పు చేసే నాలా చట్టాన్ని రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. భూ మార్పిడి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధి కి వినియో గించాలి... గుంటూరులోని మున్సిపల్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాలు లీజుకు ఇవ్వడా నికి, ఎకరానికి 1000 రూపాయల చొప్పున దీన్ని 99 సంవత్సరాలు పాటు- పొడిగించుకునే వెసులుబాటు- కల్పి స్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.. 44 ప్యాకేజీ ప్రకారం అమరావతిలో పనులనే బిడ్డర్ల కు ఇవ్వ టం కోసం ఆమోదం లభించింది.. అమరావతి రాజ ధాని చుట్టూ ఉన్న 25 గ్రామాల పరిధిలో రాజధాని తో సమా నంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఆమోదం తెలిపారు.

**నాలా సవరణ నిధులు ఇక పంచాయితీలకే**

**పవన్ సూచనకు సిఎం చంద్రబాబు ఆమోదం**

ఏపీ మంత్రివర్గ భేటీలో నాలా చట్టసవరణపై డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ కీలక సూచన చేశారు. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్చేటపుడు లభించే ఆదాయం పంచాయతీలకు అందేలా చూడాలని సూచించారు. తద్వారా పంచాయతీలు బలోపేతం అవుతాయన్నారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు.. మంచి సూచన చేశారని పవన్‌కు కితాబిచ్చారు. ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన**

**ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం**

ఏపీలోని పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టుల నిర్వహణను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ చేపట్టనుంది. ఓడరేవుల్లో ఆధునిక -టె-ర్మినల్స్ ఏర్పాటు-, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏపీఎం -టె-ర్మినల్స్ సంస్థ ఏర్పాటు- చేయనుంది. రూ.9 వేల కోట్లతో ఏపీలోని పోర్టుల్లో కార్గో హ్యాండ్లింగ్‌తో సహా ఆధునిక టెర్మినల్స్‌ను ఏపీఎం టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. ఏపీఎం టెర్మినల్స్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.



## అర్హులెవ్వరికీ పెన్షన్ రద్దు కాదు

### సీఎం చంద్రబాబు

**అమరావతి:** పెద్దఎత్తున దివ్యాంగుల పింఛన్లు తొలిగిస్తున్నారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం సచివాలయంలో అధికారులతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకంపై సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వంలో అడ్డదారిలో సదరం సర్టిఫికెట్లు తీసుకుని పెన్షన్ పొందుతున్నవారిపై ఇటీవల జరిపిన పున:పరిశీలన వివరాలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. ఈ ప్రక్రియలో అనర్హులను గుర్తించినట్టు, అన్నివిధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండి... ఎలాంటి వైకల్యం లేకుండానే కొంతమంది పెన్షన్ పొందుతున్నట్టు పరిశీలనలో తేలిందని తెలిపారు. అనర్హులైన పెన్షన్లు ధృవీకరించడానికి ప్రత్యేక వైద్య బృందాలను నియమించి నిర్ధారించినట్టు వెల్లడించారు. అయితే నకిలీ పెన్షన్లను మాత్రమే తొలిగించాలని, అర్హులైన ఏ ఒక్క దివ్యాంగ పింఛనుదారుకు పెన్షన్ రద్దు కాకూడదని సమీక్షలో ముఖ్యమంత్రి స్పష్టంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన పెన్షన్లు యధావిధిగా కొనసాగుతాయని, దివ్యాంగులు ఎవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. అలాగే తాత్కాలిక సర్టిఫికెట్ల ద్వారా దివ్యాంగుల పెన్షన్, హెల్త్ పెన్షన్ పొందేవారికి కూడా ఎప్పటిలా నెలనెలా పింఛన్ అందించాలని స్పష్టం చేశారు. వారికి పంపించిన నోటీసులు సైతం వెనక్కి తీసుకోవాలని సీఎం చెప్పారు.

## ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

**అడ్డగోలుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిక**

**ఎమ్మెల్యేలతో మాట్లాడే బాధ్యత మంత్రులకు అప్పగింత**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు లోకేష్ దగ్గర ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు .పులివెందుల మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని.. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరినీ కట్టడి చేయాలని లోకేష్ చెప్పుకొచ్చారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. లేడీ డాన్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ- అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ-లు, ఇతర కమిటీ-ల నియామకంపై ఈ భేటీలో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## లిక్కర్ కేసులో కీలక పరిణామం

### రాజ్ కసిరెడ్డి ఆస్తులు సీజ్

**అమరావతి :** లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది. తాజాగా.. మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది. వైకాపా హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటు-ంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు- సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అక్రమ మద్యం వ్యాపారం నుంచి సంపాదించిన మొత్తం రాజ్ కెసిరెడ్డి పేరిట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దామెరపల్లె, మాచన్ పల్లి గ్రామాల పరిధిలోని పలు సర్వే నెంబర్లలో రూ.కోట్ల విలువ చేసే 27.06 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు- డాక్యుమెంట్లతో సహా సీఐడీ ఆధారాలు సేకరించింది. వివిధ ప్రాంతాల్లో కూడబెట్టిన ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ. 13 కోట్లు- కాగా.. మార్కెట్ విలువ ప్రకారం రూ.వంద కోట్ల పైనే ఉంటుందని సీఐడీ వర్గాలు చెబుతున్నాయి. ఆస్తుల సీజ్‌కు ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో కెసిరెడ్డి రాజశేఖరెడ్డి ఆస్తులు అటాచ్‌మెంట్ చేయాలని కోరుతూ విజయవాడలోని స్పెషల్ ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి ముందు సిట్ అధికారులు పిటిషన్ వేయనున్నారు. కోర్టు తగిన విచారణ జరిపిన అనంతరం ఆస్తుల అటాచ్ మెంట్‌కు ఆదేశాలు జారీ చేసే అవకాశాలున్నాయి.

## ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

**రాజంపేట :** అన్నమయ్య జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రాజంపేట మండలం బాలరాజుపల్లిలో ఈతకు వెళ్లి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు మృతిచెందారు. ఊబిలో చిక్కుకుని చనిపోయారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎగువన కురిసిన వర్షాలతో బాలరాజుపల్లి సమీపంలోని చెయ్యేరు నదిలోకి వరదనీరు చేరింది. నదిలో ఈత కొట్టేందుకు అన్నమాచార్య యూనివర్సిటీ-కి చెందిన 8 మంది ఎంబీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థులు వెళ్లారు. మృతులను రాజంపేటకు చెందిన దిలీప్ మణికుమార్ (22), ఒంటిమిట్టకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్‌రెడ్డి (22), పోరుమామిళ్లకు చెందిన పి.కేశవ (22)గా గుర్తించారు.

## ఒక్క ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు

**న్యూఢిల్లీ :** భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలు ఇటీవలే కాలంలో సర్వసాధారణమైపోయాయి. రైళ్లలో అందించే ఫుడ్ నాణ్యతకు మొదలు, టాయిలెట్స్‌లో నీళ్ల కొరత వరకూ ఏటా పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. అయితే, రైళ్లలోని టాయిలెట్స్, వాష్ బేసిన్‌లలో నీళ్లు రావట్లేదని 2022-23లో ఏకంగా లక్షకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. అందులో దాదాపు 34 శాతం కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో 2022-23 ఏడాదిలోనే రైళ్లలోని టాయిలెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లు లేవట్లేదంటూ దాదాపు 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. అందులో 33,937 కేసులను సకాలంలో పరిష్కరించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కాగ్ పార్లమెంట్‌కు బుధవారం అందించింది.

## ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం

మొదటి పేజీ తరువాయి



మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్‌పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ- అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

## రెవెన్యూ శాఖకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు

### ఢిల్లీలో వచ్చేనెల 20న ప్రదానం

**అమరావతి :** ఏపీ రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో 2025 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులను కైవసం చేసుకుంది. ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్, రీసర్వే 2.0కు అవార్డులు లభించాయి. వచ్చే నెల 20 వ తారీఖున ఢిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక స్కోచ్ సమ్మిట్ లో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. ఏపీ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గౌరవం దక్కడం సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన రెవెన్యూ శాఖను తిరిగి బలోపేతం చేసే దిశగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశరలో అమలు చేసిన వినూత్న సంస్కరణల ఫలితంగా ఈ 2 స్కోచ్ అవార్డులు దక్కాయి అనడంలో సందేహ లేదన్నారు.

గత 14 నెలలుగా రెవిన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. క్షఈః÷ూ (ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ను ప్రారంభించి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచామన్నారు. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించామన్నారు. పౌరులకు సలభమైన యాక్సిస్ కల్పించామన్నారు. ఈ సిస్టమ్ కారణంగా అధికారుల సమయ పాలనలో బాధ్యత పెరిగిందన్నారు. పౌరులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందన్నారు. రాష్ట్ర స్థాయి పాలసీ మానటరింగ్ కు విశ్లేషణాత్మక డేటా లభ్యమౌతుందన్నారు. ముఖ్యంగా గత వైకాపా హయాంలో తప్పులతడకగా జరిగిన రీసర్వే 1.0 ద్వారా తలెత్తిన భూవివాదాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు . రీ సర్వే జరిగిన గ్రామల్లో గ్రామసభలు నిర్వహించగా 2 లక్షల 80 వేల అర్జీలు వచ్చాయన్నారు. వాటన్నింటినీ పరిష్కరించామన్నరు. రీ సర్వే 2.0లో ఎటు-వంటి తప్పిదాలకు అస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికా యుతంగా రీ సర్వేను చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కొ బ్లాక్ లో 200 నుండి 250 ఎకరాల వరకు రీ సర్వే చేస్తున్నామన్నారు. ఒక్కొ బ్లాక్ కు ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్వో, ఒక విఆర్ ఏను ఇచ్చామని, ఆ బ్లాక్ లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు- చేశామని చెప్పారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తున్నామని, సర్వే చేసే ముందు అందరికీ నోటీ-సులు ఇచ్చి వారికి ముందుగానే సమాచారం ఇస్తున్నామని తెలిపారు. రీ సర్వే 2.0ను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు స్కోచ్ అవార్డులు నిదర్శనమన్నారు. రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులు అని సగర్వంగా తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, సీసీఎల్ఏ జయలక్ష్మి, సర్వే శాఖ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అందుకే ఆయన విశ్వంభరుడు

### అన్న చిరుకు పవన్ జన్మదిన శుభాకాంక్షలు



**అమరావతి :** అన్నింటినీ భరించే శక్తి తన సోదరుడు, నటు-డు చిరంజీవి సొంతమని, అందుకే ఆయన విశ్వంభరుడు అని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విజయాన్ని వినమ్రతతో, అపజయాన్ని సవాలుగా స్వీకరించే పట్టు-దల ఆయన్నుంచే నేర్చుకున్నానని తెలిపారు. శుక్రవారం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిరంజీవిగా ప్రేక్షకులను రంజింపచేసి ధ్రువ తారగా వెలుగొందుతున్న మా అన్నయ్యకు ప్రేమ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన తమ్ముడిగా పుట్టడం అదృష్టమైతే.. ఆయన కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరగడం ఒక గొప్ప అనుభవం. వెల కట్టలేని జీవిత పాఠం. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చిరంజీవి ఒక అసాధారణ వ్యక్తిగా విజయాలు సాధించి ఎల్లలు దాటి కీర్తిప్రతిష్ఠలు సాధించడం నాకే కాదు.. నాలాంటి ఎందరికో స్ఫూర్తి. చిరంజీవి కీర్తికి పొంగిపోలేదు, విమర్శలకు కుంగిపోనూ లేదు. పితృ సమానుడైన అన్నయ్యకు, మాతృ సమానురాలైన వదినకు భగవంతుడు సంపూర్ణ ఆయుస్సుతో కూడిన ఆరోగ్య సంపదను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నా అని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ తమ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఫొటోలు షేర్ చేసింది. చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని 'విశ్వంభర' టీమ్ అభిమానులకు కానుక ఇచ్చింది. ఆ మూవీ గ్లింప్స్‌ను తాజాగా రిలీజ్ చేసింది. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు, 'మెగా 157' (వర్కింగ్ -టైటిల్) పేరును శుక్రవారం ప్రకటించను న్నారు. ప్రత్యేక వీడియో రానుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రమిది.

## వరంగల్ నగరానికి ప్రథమ మహిళ మేయర్ గా శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్.. :** వరంగల్ నగరానికి ప్రథమ మహిళ మేయర్ గా పదవిని అధిరోహించిన వరంగల్ మాజీ మేయర్ శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారికి వరంగల్ రూరల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మేడమ్ గారికి జన్మదినం శుభాకాంక్షలు తేలీయ జేసీన రాహత్ పర్వీన్ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి 11 డివిజన్ కాంటెస్ట్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి, మహమ్మద్ ఖాజా పాషా గ్రేటర్ వరంగల్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, మహమ్మద్ జమీరుద్దీన్ డిస్టిక్ మైనారిటీ వైస్ చైర్మన్, వరంగల్, 11వ డివిజన్లి

## యూరియా కొరతతో రైతుల గోస

- మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి వాహనాన్ని

ఆపి తమ గోడు వెళ్లబోసుకున్న పర్వతగిరి రైతులు



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** పర్వతగిరి మండల కేంద్రంలో పలు కార్యక్రమాలకు హాజరై అటువైపుగా వెళ్తున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి వాహనాన్ని ఆపిన పర్వతగిరి రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్నామని వెళ్లబోసుకోగా వెంటనే స్పందించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ గారు వరంగల్ కలెక్టర్ గారికి ఫోన్ చేసి రైతుల బాధలను తెలిపి వారికి తక్షణమే ఎరువులను అందించాలని కోరగా ఈ సమస్య ను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ గారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ ఎం. మనోజ్ గౌడ్, మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న, సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్, తదితరులు ఉన్నారు...

## పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి


- 16 మంది లబ్ధిదారులకు 6 లక్షల 79 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



**వెల్దుర్తి ఆగస్టు 21, (సమయం న్యూస్)::** వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆరు లక్షల 79 వేల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, జగ్గశంకర్ గౌడ్, తలారి మల్లేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీ



**బాన్సువాడ, ఆగస్టు 21(సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బోర్లం క్యాంపు శివారులో ఆర్టీసీ బస్సు టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బాన్సువాడ మండలం సోమ్లనాయక్ తండాకు చెందిన రమావత్ గోవింద్ అక్కడికక్కడే మృతి చెందగా, రమావత్ రాములు తీవ్రంగా గాయపడి నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. మరో బైకుపై ఉన్న ఇద్దరికి కూడా గాయాలయ్యాయి.బోర్లం క్యాంపు శివారులో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండడంతో ద్విచక్రవాహనదారులు వేరే మార్గం ద్వారా వెళ్లే ప్రయత్నంలో కామారెడ్డికి వెళ్తున్న బస్సు ఢీకొట్టింది. ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్థులు గోవింద్ మృతదేహంతో పోలీస్ స్టేషన్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు21( సమయం న్యూస్):.** కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు., ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు




**కోడంగల్, ఆగస్టు 21(సమయం న్యూస్):** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మరియు పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకుకొడంగల్ నియోజకవర్గం దుద్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోనికె జి బి వి చెట్టుపల్లి తాండ స్కూల్‌లో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు, దుద్యాల పోలీస్ సిబ్బంది సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో భాగంగా మహిళలపై జరుగుతున్న నేరాలునిర్భయ చట్టం, POCSO చట్టం గురించి, 100 డయల్, "షీ"టీమ్ నం – 181, సీసీ కెమెరాలు,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కమ్యూనిటీ పోలీసింగ్,మానవ అక్రమ రవాణ,మద్యపాన నిషేధం,బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు,గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై అవగాహన వివిధ అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబివి ఎస్ ఓ రాధిక, అధ్యాపక బృందం, వికారాబాద్ కళాబృందం ఇంచార్జ్ అశోక్, విద్యార్థులు మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

## DJ లకు అనుమతి లేదు : డీఎస్పీ నల్లపు లింగయ్య.



**కోస్గి, ఆగస్టు 21 (సమయం న్యూస్):** గణేష్ ఉత్సవాలు, ఇతర మత పరమైన పండగల సందర్భంగా డీజేలకు అనుమతి లేదని డీఎస్పీ నల్లపు లింగయ్య ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు.గురువారం కోస్గి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కోస్గి, మద్దూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి డీఎస్పీ నల్లపు లింగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ... కోస్గి,మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధిక శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టంల వల్ల పెద్దవారికి ముఖ్యంగా వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు, విద్యార్థులు, చిన్న పిల్లలకు, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి హానికరం కావడంతోపాటు శబ్ద కాలుష్య చట్టాల ఉల్లంఘన మరియు ఉత్సవాలను సాంప్రదాయంగా నిర్వహించుకోవడానికి డీజే లను నిషేధిస్తున్నట్టు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ IPS ఆదేశాల మేరకు డీఎస్పీ తెలిపారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా మరియు ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తు డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే సీజ్ చేసి మండపం యొక్క ఆర్గనైజర్స్ పై కేసు నమోదు చేసి, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు.ఉత్సవాలలో డీజేలకు బదులుగా చిన్న సౌండ్ బాక్సులను, షేర్ బ్యాండ్ తో పండుగలను సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే విధంగా ప్రజలు ఉత్సవల కమిటీ ఆర్గనైజర్స్ యువతకు దిశ నిర్దేశం చేయాలని అలాగే జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని. రాష్ట్రంలో నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డిఎస్పీ కోరారు.



వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే దండం చెరువు పరిశీలించిన డీఎస్పీ...డీఎస్పీ నల్లపు లింగయ్య, కోస్గి సర్కిల్ పోలీస్ అధికారులు మరియు మున్సిపల్, విద్యుత్ అధికారులు తదితరులు గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే దండం చెరువును ముందస్తు పరిశీలించి అక్కడ విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి, ప్రజల సౌకర్యార్థం ముందస్తు ఎలాంటి పనులను చెయ్యాలని నోట్ చేసుకొని త్వరలో ఆ పనులను సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని డిఎస్పి సూచించారు.ఈ కార్యక్రమంలో కోస్గి, సీఐ సైదులు, ఎస్సై బాలరాజు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, SI2 ఆంజనేయులు, ఉత్సవ కమిటీ పెద్దలు వివిధ గ్రామల యువకులు, గణేష్ ఉత్సవ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ లో చెరినా మల్కాజ్‌గిరి యువకులు.

**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ ఆగస్టు 21**

ఈరోజు మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మల్కాజిగిరి క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. నేరేడ్మెట్ జేజే నగర్‌కు చెందిన సాయి విజయ్, మధు రాకేష్, ప్రవీణ్ కుమార్, సన్నీ, నాని, కిట్టు మరి కొందరుయువకులు ఎమ్మెల్యే గారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరే యువకులను ఎమ్మెల్యే గారు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో కొత్తగా చేరిన యువతతో మల్కాజిగిరి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సర్వే నరేష్, నవీన్ రాజు, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, విక్రమ్ గౌడ్,రమేష్, రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ లంటూ ఆర్ఎంపీలపై దాడులు సమంజసం కాదు

- తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా
- అధ్యక్షుడు షేక్. హసన్
- ( సమయం ఇంటర్వ్యూ లో ...)

**ఖమ్మం ,ఆగస్టు 21:( సమయం న్యూస్ ) :**గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీలపై ప్రభుత్వపరంగా దాడులు చేయడం సమంజసం కాదని తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్. హసన్ ( ముష్టికుంట్ల ) అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయం ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక అంశాలపై తన అభిప్రాయాలను ప్రకటించారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఇతర గ్రామీణ వైద్యుల సంఘాల వలె తమ సంఘం కూడా సంఘ సభ్యుల అభివృద్ధికి పాటుపడుతూ సంఘ బలోపేతం , పటిష్టత కు విశేష కృషి జరుపుతున్నమన్నారు. సంఘం తరపున సభ్యుల సమస్యల పరిష్కారం విషయంలో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం రాజీలేని వైఖరితోపాటు సభ్యులకు ప్రతి విషయంలో అండదండలుగా ఉంటూ వస్తోందని , భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తమ సంఘం పనిచేస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తమ సంఘం మండలాల వారీగా కమిటీలు ఉన్నాయని , ఆ కమిటీలు అన్నీ కూడా చు-



రుకుగా తమ తమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీలుగా పనిచేస్తున్న గ్రామీణ వైద్యులు ప్రస్తుతం ఇంజక్షన్లు ఇవ్వడానికి భయపడే వాతావరణం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ .. ఆర్ఎంపీలను నకిలీ డాక్టర్లు అంటూ ప్రభుత్వపరంగా జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. క్షేత్రస్థాయిలో సామాన్య పేద ప్రజలకు ప్రథమ చికిత్స అందజేస్తున్న గ్రామీణ వైద్యులు ఒక విధంగా సామాజిక సేవ తత్పరులంటూ ఆయన అభివర్ణించారు. ఆర్ఎంపీలను నకిలీలు అంటూ కించపరచడం , వారిపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ప్రథమ చికిత్స చేయడంతో పాటు అత్యవసర పరిస్థితులలో వారికి జిల్లా కేంద్రం లో దగ్గరుండి చికిత్స చేయించడమే కాకుండా అవసరమైతే హైదరాబాద్ వంటి రాజధానికి కేంద్రంలో రోగులతో పోయి వారు కోలుకునే వరకు సహాయం చేసే వారు గ్రామీణ వైద్యులని స్పష్టం చేశారు. ఇలాంటి ఖరీదైన చికిత్స సమయంలో మాత్రమే కాకుండా చికిత్స అనంతరం కూడా రోగుల యోగా క్షేమాలు కనుక్కునేది ఆర్ఎంపీలు మాత్రమేనన్నారు. ఇలాంటి సామాజిక సేవ చేస్తున్నటువంటి ఆర్ఎంపీలను టార్గెట్ చేయడం సరికాదని , గ్రామీణ ప్రాంతాలలో ప్రజలే మీ సేవలు మాకు అవసరం లేదు అని చెప్పిన మరుక్షణం మేం అక్కడ వైద్య సేవలు చేయమని స్పష్టం చేశారు. ప్రజలు కోరుకున్నంత కాలం గ్రామీణ ప్రాంతాలలో వేద ప్రజలకు తాము సేవలు అందజేస్తూనే ఉంటామన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిని చేసిన ఎమ్మెల్యే.



**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ ఆగస్టు 21:**ఈరోజు మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో , నేరెడ్ మెట్ డివిజన్ యాప్రాల్‌కు చెందిన శ్రీ భీమేశ్వరరావు గారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) (LOC) కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయల) విలువైన ఎల్ఓసి పత్రాన్ని మల్కాజ్గిరి ఎమ్మెల్యే గారు స్వయంగా లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ , మధుసూదన్ రెడ్డి, రమేష్, సర్వే నరేష్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**కామారెడ్డి,ఆగస్టు 21(సమయం) న్యూస్.** కామారెడ్డి. మాయమాటలు చెప్పి చోరీలకు పాల్పడుతున్న నలుగురు అంతర్రాష్ట్ర దొంగలను కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఈ వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 26న భిక్కనూరు మండలంలోని దత్తాత్రి వెదురుబొంగుల షాపులో ఊరే లక్ష్మి వద్దకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి షాప్ పేరుతో లోన్ ఇప్పిస్తామని మాయమాటలు చెప్పారు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడును దొంగిలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి పలు ఆధారాలు సేకరించారు. గురువారం టోల్ గేట్ వద్ద ఒకరిని. కామారెడ్డిలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. అరెస్ట్ అయినవారు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ముఖేడ్ కు చెందిన ఆఫ్తాబ్ అహ్మద్ షేక్. ఉమ్రికి చెందిన ఫహీమాబేగం. నాగపూర్ సిటీకి చెందిన కబీరుద్దీన్. అబ్దుల్ రహ్మాన్ షేక్. అలాగే నాగపూర్ కు చెందిన దీపక్ కిసాన్ సాలుంకే. వీరి వద్ద నుంచి మూడు తులాల పుస్తెల తాడు. రెండు కార్లు. ఒక బైక్. మొబైళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ వివరించగా వీరు రాష్ట్రంలోని ఆదిలాబాద్. సిద్దిపేట. హైదరాబాద్. నిర్మల్. కామారెడ్డి జిల్లాల్లో గత ఏడాది జనవరి నుండి జరిగిన ఎనిమిది దొంగతనాలకు సంబంధించి నేరాన్ని ఒప్పుకున్నారని తెలిపారు. ప్రధాన నిందితుడు ఆఫ్తాబ్ అహ్మద్ షేక్ గతంలో దాదాపు అరవై దొంగతనాలు. అటెన్షన్ డైవర్షన్ కేసుల్లో పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడని చెప్పారు. ఇతన్ని ఆదిలాబాద్. నిర్మల్. హైదరాబాద్. సిద్దిపేట పోలీసులు గాలించినా అంతవరకు చిక్కలేదని పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి. కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి. భిక్కనూరు సీఐ సంపత్. ఎస్సై ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్



**శేరిలింగంపల్లి ఆగస్21 సమయం న్యూస్, :** ఈ నెలలో జరగనున్న గణేష్ ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని ఎటువంటి పొరపాట్లు అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. గురువారం జోనల్ కమిషనర్ కార్యాలయ సమావేశపు హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో నియోజకవర్ గణేష్ ఉత్సవ నిర్వాహకులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ వారితో జోనల్ కి సంబంధించిన అధికారులతో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ సహా పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి గణేష్ ప్రిపరేడెన్స్ మీటింగ్ నిర్వహించి మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, రాయసముద్రం చెరువు, సాకి చెరువు, గంగారం చెరువు, గౌతమ్ బేబీ పాండ్, కడియం కుంట, దుర్గం చెరువుతోపాటు ప్రధాన ,అంతర్గత రహదారులను శుభ్రపరచాలని ఆయా విభాగాల మధ్య ఎటువంటి సమన్వయ లోపం లేకుండా ఉత్సవాలకు ఏర్పాట్లు



చేయాలని, ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలన్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లకు సిద్ధం చేయాలని, వాటిల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ముందస్తుగా తొలగించి సంసిద్ధం చేయాలని సూచించారు. శోభాయాత్రలు జరిగే ప్రాంతాలలో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, సానిటేషన్ సహా అనుబంధ అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని, డెంగ్యూ కేసులు గుర్తించ బడిన ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద పచ్చదనం, పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీసీలు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం , పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా విభాగాల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్, మెంబర్లు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు విరివిరిగా రుణాలు

- సెర్ప్, మెప్మా ద్వారా రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి



**నిజామాబాద్, ఆగస్టు 21( సమయం న్యూస్). :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్దిదారులైన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామాభివృద్ధి సంస్థ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 4348 మంది లబ్దిదారులకు రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 3916 మంది లబ్దిదారులకు రూ. 46.59 కోట్లు, మెప్మా ద్వారా 432 మందికి రూ. 4.36 కోట్లు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం మంజూరు చేశామని తెలిపారు. అర్హులైన ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా మరింత విరివిగా రుణాలు అందించడం జరుగుతుందని, లబ్దిదారులు అందరూ వెంటనే ఇంటి నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి హితవు పలికా.

# స్టాండింగ్ కమిటీ లో 32అంశాలు, 7 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం



**హైదరాబాద్, ఆగస్టు 21: సమయం న్యూస్) :** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 32, అంశాలు, 7 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు.

ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్. వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత,సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డా. ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, బాత జబీన్, మహాలక్ష్మిరమన్ గౌడ్, సి. ఎన్. రెడ్డి, మహమ్మద్ బాబా ఫసియుద్దీన్, వి. జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ లు రఘు



ప్రసాద్, సత్యనారాయణ వేణుగోపాల్, సుభద్ర, పంకజ, గీతా రాధిక, మంగతాయారు, జోనల్ కమిషనర్ లు ఆర్ హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి సిసిపి శ్రీనివాస్, సి ఈ లు భాస్కరరెడ్డి, సహదేవ్ రత్నాకర్,అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్. ఈ సందర్భంగా శ్రీకృష్ణ అష్టమి పండుగ సందర్భంగా నిర్వహించిన శుభా యాత్రలో రామంతా పూర లో జరిగిన సంఘటన విచారం వ్యక్తం చేస్తూ స్టాండింగ్ కమిటీ సమావేశం ప్రారంభంలో మేయరు, కమీషనర్ సభ్యులు బాధికారులందరూ కలిసి మరణించిన వారిగి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించడం

# బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని పిలుపు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో...
- ఈనెల 25న బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని పిలుపు...
- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

**శేర్లింగంపల్లి ఆగస్టు 21 సమయం న్యూస్.:** రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపడుతున్న బీసీల సత్యాగ్రహ దీక్షను వెనుకబడిన తరగతుల ప్రజలు హాజరై మన హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ



ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ కోరారు కోరారు,స్థానిక సంస్థల ఎన్నికల ముందే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. బీసీలంతా సంఘటితమై ముక్తకంఠంతో గర్జిస్తే మన హక్కులు మనం సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొంతిపోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి సర్వీస్ యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం రాజేష్, రజక సంఘం కిషోర్, ముదిరాజ్ సంఘం రాజు, బిసి నాయకులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న జూనియర్ ఇంటర్నేషనల్ టోర్నీ




**క్రీడా ప్రతినిధి ఆగస్టు 21 :** పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరుగుతున్న కోటక్ ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ 2025 అండర్-19 విభాగంలో గురువారం ప్రి-క్వార్టర్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా జరిగాయి.పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ రౌనక్ చౌహాన్ ప్రణవ్ మంజునాథ్‌పై 21-12, 21-16తో విజయం సాధించాడు. నార్త్‌ఈస్ట్ నుండి వచ్చిన ప్రతిభావంతుడు బోర్నిల్ ఆకాష్ చాంగ్మై ఆదిత్య త్రిపాఠిని సులభంగా మట్టికరిపించాడు. 4వ సీడ్ సూర్యాక్ష్ రావత్ అర్యన్ తల్వార్‌పై నేరుగా గేమ్స్‌లో గెలిచాడు. అలాగే అన్ష్ నేగి, ప్రనౌవ్ రామ్ నగలింగం, ధ్యాన్ సంతోష్, టంకర గ్నానదత్తు తలసిల, ఇరాన్‌కు చెందిన అమిరాలి అహ్మదిలూ తదుపరి రౌండ్‌కి అర్హత సాధించారు.మహిళల సింగిల్స్‌లో సంచలనం సృష్టిస్తూ తన్వి పత్రి టాప్ సీడ్ ఇషితా నేగిను 21-17, 21-12తో ఔట్ చేసింది. 3వ సీడ్ శ్రియాంశి వలిశెట్టి, 7వ సీడ్ నవ్య కందేరి విజయాలు సాధించగా, తనూ చంద్ర, తన్వి రెడ్డి అండ్లూరి, దీక్షా సుధాకర్, ఆదర్షిని శ్రీ బూపతి బాలాజీ, ఐక్య శెట్టి తదుపరి రౌండ్‌లోకి ప్రవేశించారు.

పురుషుల డబుల్స్‌లో భవ్య ఛాబ్రా-లాల్‌రంసంగా జోడీతో పాటు గోకుల్-విశాంక్, అమన్

## మధురలో మేకల పెంపకం, మేకపాలు ఉత్పత్తుల ప్రాసెసింగ్ శిక్షణలో జిల్లా పశువైద్యాధికారులు



- ఇప్పటికే కొత్తగూడెంలో మేకపాల విక్రయ కేంద్రం ఏర్పాటు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు21( సమయం న్యూస్) :** గిరిజనులు విస్తృతంగా నిర్వహిస్తున్న మేకల పెంపకాన్ని మరింత బలోపేతం చేయడానికి, అలాగే మేకపాలు మరియు వాటి ఉత్పత్తుల తయారీ విధానాలను నేర్చుకొని జిల్లాలో అమలు చేయుటకు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సూచనలతో, జిల్లా నుండి ముగ్గురు పశువైద్యాధి కారులు 2025 ఆగస్టు 18 నుండి 22 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మధురలోని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ గోట్స్ (CIRG), మక్దూమ్‌లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.ఈ శిక్షణలో భాగంగా వారు మేకల పెంపకంలో ఆధునిక సాంకేతిక పద్ధతులుమేకలలో అధిక పాల ఉత్పత్తి పెంపొందించడానికి అనుసరించాల్సిన విధానాలుమేకల జాతి మెరుగుదలకు కృత్రిమ గర్భధారణ సాంకేతికతపశుగ్రాసాల వినియోగం, దాణా మిశ్రమాల తయారీమేకపాలు మరియు మేకపాలు ఉత్పత్తుల ప్రాసెసింగ్ పద్ధతులువంటి అంశాలలో శిక్షణ పొందుతున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడవి ప్రాంతం ఎక్కువగా ఉండడం వలన మేకల పెంపకానికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు లభ్యమవుతాయని పేర్కొన్నారు. దీని ద్వారా గిరిజనులు స్థిరమైన జీవనోపాధి సాధించేందుకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా “ఆకాంక్షిత జిల్లా”గా కేంద్ర ప్రభుత్వం వారు నీతి ఆయోగ్ ద్వారా గుర్తించిన నేపథ్యంలో, ఈ శిక్షణ గిరిజనుల ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సహజ వనరులు, అడవి ప్రాంతాలు అధికంగా ఉండే ఈ జిల్లాలో మేకల పెంపకం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కూడా పేర్కొన్నారు.ఇప్పటికే జిల్లాలో మేకపాలపై అవగాహన కోసం కొత్తగూడెంలోని ఫుడ్ కోర్టులో మేకపాల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, ఆగస్టు 21:( సమయం న్యూస్ )** పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.

సుబ్లేడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మాకుల తండా వరకు 5 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు గ్రామంలో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.రైతన్నలకు గతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని అన్నారు.అర్హులైన పేదలందరికీ దశల భారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు.

భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామంలో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలు కూడా కొంత తగ్గుముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చూసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అండ

- ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు
- 180 మంది లబ్ధిదారులకు ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ.
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.



**పటాన్ చెరు, ఆగస్టు 21,(సమయంన్యూస్) :** పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రాపురం రెవిన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 1.89 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చేరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళలను ఆర్థికంగా అబివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు పుష్పా నాగేష్ యాదవ్, కుమార్ యాదవ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, మాజీ ఎంపీపీ దేవానంద్, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# కస్టడీ బిల్లు ప్రతిపక్షాలపై బీజేపీ కుట్ర

- సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం



**ఖమ్మం, ఆగస్టు 21: ( సమయం న్యూస్ ) :** ప్రజల ందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంట్ చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకొస్తోందని , ఈ నేపథ్యంలో కస్టడీ బిల్లు ప్రతిపక్షాలపై బిజెపి పండిన కుట్ర అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం విమర్శించారు. గురువారం టేకులపల్లిలో జరిగిన దొంగల కోటయ్య సంస్కరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలతో 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రినైనా పదవిలో నుంచి తీసివేసే బిల్లును కేంద్రం పార్లమెంట్ లో బుధవారం ప్రవేశపెట్టిందన్నారు. నేరం రుజువై ఐదేళ్ల పాటు శిక్షపడే అవకాశం ఉండే సెక్షన్లు ఉన్న కేసులో నిందితులు ఎవరైనా 30 రోజుల పాటు బెయిల్ లేకుండా జైలులో ఉంటే పదవి నుంచి తొలగించవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు ఈ బిల్లు ఓ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయటమే లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని ఆరోపించారు. పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో కార్మికసంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్ , కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు రాజారావు, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, దొంగల కోటయ్య కుమారుడు, ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు, అల్లుడు డాక్టర్ అల్లాడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు21( సమయం న్యూస్).** జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ, ఈ రోజు రాత్రి 10:05 నిమిషాలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నదని ఆయన తెలిపారు.ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మే-రకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు:

సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం - 08743-232444

వరదల కంట్రోల్ రూమ్ - 7981219425

జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ - 08744-241950

ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం - 7995268352

ప్రజలందరూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

## సీఎం సోదరుడి తిరుపతి రెడ్డి ఆహ్వానం

● ఎంగేజ్మెంట్ లో హాజరైన జరిపేటి జైపాల్.



**శేరిలింగంపల్లిఆగస్టు21సమయంన్యూస్ .** కొడంగల్ నియోజకవర్గ సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్ ఆహ్వానానికి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు, ఈ మేరకు ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేట జైపాల్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డితో ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని జరిపేటి జైపాల్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంకర మిషన్ వారి ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు

● ఉప్పు లింగాపూర్ గ్రామ యువతను అభినందించిన ద బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి



**వెల్దుర్తి ఆగస్టు 21, (సమయం న్యూస్):** వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి ఉప్పు లింగాపూర్ రోడ్డు గుంతలు పడడంతో వెల్దుర్తి కంకర మిషన్ ఆధ్వర్యంలో ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు గురువారం రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ట్రాక్టర్లు, ఎక్స్కావేటర్ సహాయంతో గుంతల్లో సిమెంట్ కంకరతో రోడ్డును చదును చేశారు. దీంతో ఈ రహదారి గుండా ప్రయాణించే గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలో విపత్తులు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.

**మహబూబ్ నగర్ ఆగస్టు21( సమయం న్యూస్() :** మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తున్న రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ జిల్లాలో వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ దివిటిపల్లి మహారాజా ఫ్యాక్టరీకి దెబ్బతిన్న రోడ్లు పరిశీలించారు అలాగే రాందాస్ తండా రోడ్డు పరిశీలించారు అనంతరం చిట్టబోయినపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను పరిశీలించి విద్యార్థినిలతో భోజనం చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయేందీర బోయి, అడిషనల్ కలెక్టర్స్ శివేంద్ర ప్రతాప్, ఏనుగురు నరసింహారెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందీర బోయి, జిల్లా అడిషనల్ కలెక్టర్స్ శివేంద్ర ప్రతాప్, ఏనుగు నరసింహారెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నార

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర కు శ్రీకారం.

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**ఆదిలాబాద్ ఆగస్టు 21(సమయం న్యూస్). :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కూలి కుటుంబాల జీవనోపాధులను ఒక ఆర్థక సంవత్సరములో 100 రోజుల కనీస కూలి పని కల్పించడానికి ఉద్దేశించబడిన ఈ కార్యక్ర మాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభిం చేందుకు శ్రీకారం చుట్ట నున్నారనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ఈ నెల ఆగస్టు 22 శుక్రవారం ప్రతి గ్రామ పంచాయతీ లో “పనుల జాత ర 2025”లి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలనీమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము ద్వారా పనుల జాతర -2025” లో బాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరింత అంకిత భావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాదు జిల్లాలోని (20) మండలాల పరిధిలోని అన్ని (473) గ్రామాలలో “ఆయా నియోజక వర్గాల్లోని, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరువుతారని సుమారు 62,27,74,000 రూపాయల నిధులతో (3034) పనులకు భూమి పూజ , ప్రారంభోత్సవాలు చేయనున్నారనీ , అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.

# ఘనంగా టీచర్స్ టిఎల్ఎం మేళా

**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 21,(సమయం న్యూస్) :**
సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం ఎఫ్ఎల్ఎన్, టిఎల్ఎం మేళాను మండల విద్యాధికారి కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సృజనాత్మక బోధనోపక రణాలను (టిఎల్ఏం) ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి కుమారస్వామి మాట్లాడుతూ, విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు బోధనాభ్యాస సామగ్రిని తయారు చేయాలని సూచించారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సామాజిక శాస్త్రాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, నాటికలు, పాటలు వంటి విభాగాల ద్వారా విద్యార్థుల ప్రతిభ వెలికితీయాలని పిలుపునిచ్చారు.జిన్నారం జూనియర్ కాలేజ్ అధ్యాపకులు మాట్లాడుతూ, ఆడుతూ పాడుతూ నేర్చుకునేలా బోధన సామగ్రి తయారీ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పోటీ పరీక్షలు, సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.ఈ మేళాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి జిల్లా స్థాయి ప్రదర్శణకు పంపించారు. కార్యక్రమంలో ఎంఈఓ కుమారస్వామి, ప్రధానోపాధ్యా యులు విజయ్ కుమార్, కవిత, శ్రీదేవి, మృదుల, పిఆర్టియు నాయకులు అనిల్, పవన్, ప్రదీప్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





వ్యాఖ్యాతగా కాశీ నాథ్, న్యాయనిర్ణేతలుగా వెంకన్న, నాదీమ్, మొగులయ్య వ్యవహరించారు.

## రాయపోల్ లో నానో యూరియా పిచికారి.



**రాయపోల్,ఆగస్టు21:** మండల కేంద్రం రాయపోల్ లో గజ్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకుడు బాబు నాయక్ ఆధ్వర్యంలో రైతులకు నానో యూరియా పిచికారి పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గూని లక్ష్మీ ప్రత్తి పంటపై నానో యూరియా పిచికారి చేసి, దాని వినియోగం, ప్రయోజనాలు రైతులకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నానో యూరియా నైట్రోజన్ వినియోగాన్ని పెంచుతుంది.మొక్కల పెరుగుదల,దిగుబడి,నాణ్యత మెరుగుపడుతాయన్నారు.సాదారణ యూరియా పై ఆధారాన్ని తగ్గించి,రైతు వ్యయాన్ని తగ్గిస్తుందన్నారు.అలాగే పర్యావరణ హితం మట్టి ,నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందాన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్, విస్తరణ అధికారి ప్రవీణ్ కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు, వాస్తవాలను వెలికితీయడమే జర్నలిస్టు పాత్ర



**రాయపోల్ ఆగస్టు21:** ప్రజా సమస్యలను, సంఘటనలు వాస్తవాలను వెలికి తీయడమే లక్ష్యంగా జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి నగేష్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గొల్లపల్లి నగేష్, గౌరవ అధ్యక్షులుగా సంతోష్, ఉపాధ్యక్షులుగా కావేటి బాబు లను ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి నగేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని మేలుకొలపడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని దానికి అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. జర్నలిస్టుల ముసుగులో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా నిబద్ధతతో నిర్భయంగా పనిచేస్తానని ప్రజలకు తెలిపారు. మండలంలోని ఎలాంటి సమస్యలు ఉన్న ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించవచ్చని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా రణం అజయ్ గౌడ్, కోశాధికారిగా బొల్లం రాజేష్, సలహాదారులుగా డప్పు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా శ్రీరాములు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి.



**రాయపోల్,ఆగస్టు21:** వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద నియమనిబంధనలు పాటించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లను విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట ఆగస్టు21( సమయం న్యూస్) :** గురువారం కుకునూరుపల్లి ప్రభత్వ ఐటీఐ లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీఐ కళాశాలలో ఆన్ ఇండస్ట్రియల్ రోబోటిక్ మరియు డిజిటల్స్, అడ్వాన్స్డ్ సిఎన్సి మిషన్ టెక్నాలజీ, మెకానిక్ ఎలక్ట్రానికల్ వాహనం, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫయర్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, మన్యూఫ్యాక్షరింగ్ ప్రాసెస్ అండ్ ఆటోమేషన్ లపై అందిస్తున్న శిక్షణను గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 10వ తరగతి పూర్తయిన విద్యార్థిని విద్యార్థులకు సిద్దిపేట, కుకునూరుపల్లి మరియు దుబ్బాక ప్రభుత్వ ఐటీఐ లలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అధునాతన మిషనరీల ద్వారా శిక్షణ ఇస్తూ వందశాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. జిల్లాలో ఆటో మొబైల్, భారీ మరియు చిన్నతరహా వాహనాల యంత్రాల పనితీరు, ప్లంబింగ్, సిఎన్సి మిషనరీ మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞానం పై అందిస్తున్న శిక్షణను మరియు స్వయం ఉపాధి రంగాలపై విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లక్ష్యంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. అదేవి ధంగా ఐటీఐ లలో అందించే శిక్షణ గురించి మరికొంతమందికి తెలియజేయని అన్నారు. అనంతరం ఐటీఐలో మొక్కను నాటారు. రామచంద్రపూర్ గ్రామంలో లబ్దిదారు బండారి చంద్రమ్మ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించి త్వరగా ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసుకోవాలని లబ్ధిదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ, ఐటీఐ ప్రిన్సిపల్ వెంకటరమణ, ఇండస్ట్రియల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయంలో యూరియా కోసం రైతులు కాళ్ళు మొక్కే దుస్థితి

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్**



రైతులు కాళ్లు మొక్కే పరిస్థితి కాంగ్రెస్ పాలనలోనే రావడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో విలేకరులతో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ దుర్మార్గ పాలనలో యూరియా కోసం రైతులు కష్టపడాల్సి పరిస్థితి ఉందని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షంలో చెప్పులను లైన్‌లో ఉంచి గంటల తరబడి నిలబడినా కూడా యూరియా అందక రైతులు బాధపడుతున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితి రావడం రాష్ట్రానికి సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు సరిపడ యూరియా అందించేవిధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు, లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి భారీ నిరసన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు.

## మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు రైతులు కృషి చేయాలి.

**- నెలనెలా స్థిరమైన ఆదాయం**

**- ఆయిల్ పామ్ తోనే సాధ్యం**



**నెల్లుకుదురు ఆగస్టు21( సమయం న్యూస్). :** ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్నలి నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామానికి చెందిన రూపిరెడ్డి గోపాలరెడ్డి యొక్క వ్యవసాయ క్షేత్రాన్ని అధికారులతో పరిశీలించారు. రూపిరెడ్డి గోపాలరెడ్డి సాంప్రదాయ పంటలకు భిన్నంగా తనుకున్న మొత్తం ఆరు ఎకరాలు వ్యవసాయ భూమి లో 6 ఎకరాల విస్తీర్ణంలో పామ్ ఆయిల్ పంట సాగు చేసి రికార్డ్ స్థాయిలో మూడున్నర సంవత్సరాల్లోనే ఒక ఎకరానికి 10 (పది) టన్నులు చొప్పున మొత్తం 60( అరవై ) టన్నులు దిగుబడి సాధించి, జిల్లా లో ఆదర్శం గా నిలిచి, ఆయిల్ పామ్ సాగు తో స్థిరమైన ఆదాయము పొందుతూ, సాఫ్ట్వేర్ ఉద్యోగి జీతం వలె ఆదాయం పొందు తున్నారన్నారని తెలిపారు. ఎకరానికి లక్షన్నర ఆదాయం గడిస్తున్నారని అన్నారు. బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు. ఈ సందర్శనలో తహసిల్దార్ సిహెచ్. నరేష్, మండల వ్యవసాయ అధికారి యాష్మిన్, క్షేత్రస్థాయి అధికారులు పి .నర్మద, ఏ.రాజ్ కుమార్, విజయపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజన్స్ సమసజానికి మార్గ నిర్దేశకులు

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ**




**హన్మకొండ ఆగస్టు 21( సమయం న్యూస్). :** నడుస్తున్న సమాజానికి సీనియర్ సిటీజన్స్ మార్గదర్శకులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ అన్నారు. ఈరోజు ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో ఏర్పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "తల్లిదండ్రులను దైవసమానులుగా భావించినప్పుడే మనిషి విలువకు అర్థం అన్నారు. చట్టపరమైన వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికిహొకృషి చేస్తామని అన్నారు. సీనియర్ సిటీజన్స్ సమాజంలో గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వపరంగా చేపట్టాల్సినహొచర్యలు ఆచరణరూపం దాల్చడానికి డి.ఎల్.ఎస్.ఏ. కృషిచేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులు ఉంటారని, వారిని ఏ విధంగా కూడా ఇబ్బందుల పడనీయకుండా కుటుంబ సభ్యులు చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.సుధీర్ మాట్లాడుతూ "వృద్ధులను గౌరవించడం మన ధర్మం, వారికి బ్రతుకు భరోసా కల్పించడం మన ధ్యేయం, వారిని ఆదరించడం మన కర్తవ్యం, వారి పట్ల ప్రేమ చూపడం మనిషి తరం యొక్క నిజమైన నిర్వచనం అని తెలిపారు. సీనియర్ న్యాయవాది తీగల.జీవన్ గౌడ్ మాట్లాడుతూ "వృద్ధుల పాత్ర ఎంతో విలువైనదిగా తెలిపారు. వృద్ధులు అంటే వయసు పెరిగిన వారు కాదు, జీవన అనుభవాల ఖజానా, జ్ఞాన సంపదగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, న్యాయవాదులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత

- మానవ అక్రమ రవాణా పైన అవగాహన అవసరం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం ఆగస్టు 21( సమయం న్యూస్):** బాలల రక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని....వారి భవిష్యత్తును సురక్షితంగా, సంతోషంగా మార్చడానికి అందరూ కృషి చేయాలనీ... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు గురువారం బాల బాలికల రక్షణ,మానవ అక్రమ రవాణా అనే అంశాల పైన ప్రజ్వల ఎన్జీవో... ఏకాశీల బి ఆర్ కాలేజ్ లో జిల్లా రిసోర్స్ పర్సన్ కి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి రక్షణ ప్రథమ కర్తవ్యం గా అందరూ పరిగనించాలన్నారు చిన్నారుల ప్రాథమిక అవసరాలు తీరుస్తూనే.. శారీరక, మానసిక లేదా లైంగిక వేధింపులకు గురికాకుండా చూసుకోవడం కూడా అత్యంత ప్రాధన్యమన్నారు పిల్లలకు విద్య, వైద్యం,. ఆహారం ఆశ్రయం పొందే హక్కు ఉందని..ఃు హింస, దోపిడీ, అక్రమ రవాణా కు గురి కాకుండా చూసుకోవలిసిన బాధ్యత ఉందన్నారు బాలల రక్షణకు అధికారుల కృషి తో పాటు ...సమాజం నుండి కూడా సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు .వివిధ కార్యక్రమాల ద్వారా...బాల బాలికల సంరక్షణ కోసం ఉన్న చట్టాలు, విధానాలను, రక్షణ సేవలను, హక్కుల గురించి అవగాహన కల్పించాలన్నారుబాలల రక్షణ.. విద్యార్థి దశలో క్లిష్టమైనదని... బాల బాలికలు 12 సంవత్సరాల పాటు పాఠశాలల్లో గడుపుతారని... అందుకని పాఠశాల యాజమాన్యం, పిల్లల తల్లిదండ్రులు వారి సంరక్షణ కోసం ప్రధాన భూమికను నిర్వహించాలన్నారు బాలబాలికలు సామాజిక భద్రతా ప్రయోజనాలను అనుభవించాలని ... ఆరోగ్యంగా పెరగడానికి, అభివృద్ధి చెందడానికి మన వంతుగా బాధ్యత వహించాలన్నారు అన్ని రకాల నిర్లక్ష్యం, క్రూరత్వం, దోపిడీల నుంచి బాలలకు రక్షణ కల్పించాలని...ఏ రకమైన అక్రమ రవాణాకు వారు గురికాకుండ చూసుకోవలిసినవసరం ఉందన్నారు ఈ అవగాహన సదస్సులో అభ్యసించిన అంశాలను... కాంప్లెక్స్ సమావేశాలు, తల్లిదండ్రులతో జరిగే సమావేశాలలో చర్చించి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు మానవ అక్రమ రవణ ఏ విధంగా జరుగుతుంది,ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అసా ంఘిక కార్యకలాపాలను పాల్పడే వారి బారిన పడకుండా ఎలా జాగ్రత్తగా ఉండాలి, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ఏం చేయాలో తదితర మానవ అక్రమ రవాణా నిరోధ అంశాల పైన ప్రతీ పాఠశాల, కళాశాలలో అలాగే వివిధ సామజిక కార్యక్రమాలలో అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమం లో కోర్స్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జి సి డి ఓ గౌసియా బేగం, సెంటర్ ఇంచార్జ్ మల్లిఖార్జున్, ప్రజ్వల ఎన్జీవో ప్రతినిదులు అంబర్ సింగ్, కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎముల యాదగిరి.



**రాయపోల్, ఆగస్టు 21, (సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎముల యాదగిరి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పోరాటాల త్యాగాల చరిత్ర అని, 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది, మలిదశ ఉద్యమంలో 1200 మంది రాష్ట్ర సాధనలో అమరులయ్యారన్నారు. అమరవీరుల త్యాగ ఫలితంగా సిద్ధించిన రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిత్రమైపోయాయన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీలు ఇచ్చిందన్నారు. ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నెలకు 30 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. మలిదశ ఉద్యమంలో అమరులైన 1200 మంది ఉద్యమకారులలో సగం మందికే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది లక్షల ఆర్థిక సాయం చేసిందని, మిగతా ఉద్యమకారులకు ఆర్థిక, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. 100 ఎకరాలలో అమరవీరుల స్మృతివనం ఏర్పాటు చేయాలన్నారు. అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు 50 శాతం సబ్సిడీతో కూడిన కోటి రూపాయల వ్యాపార నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలన్నారు. రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించి సాంస్కృతిక పాలసీని ప్రకటించాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో అమరవీరులకు గుర్తుగా స్మారక భవనం నిర్మించాలన్నారు. ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య ప్రమాద బీమా సహకారం కల్పించాలన్నారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలలక్ష్మి, లింగారెడ్డి, చిత్తార, దోసల ధనలక్ష్మి, ప్రశాంత్, కాసారం కృష్ణగౌడ్, జర్నలిస్ట్ పుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర - 2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయండి.

**ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

హన్మకొండ ఆగస్టు21( సమయం న్యూస్) : గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22వ తేదీన నిర్వహించనున్న పనుల జాతర 2025 కార్యక్రమంపై ఎంపిడిఓలు, ఎంపీఓలు, డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు, ఏపీఓలతో సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో 15కోట్ల 61 లక్షల వ్యయంతో 2802 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు. పనుల జాతర 2025 లో భాగంగా ఆగష్టు 22న పంచాయతీ రాజ్ % గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం, నూతనంగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, కంపోస్ట్ పిట్స్, పౌల్ట్రీ షెడ్స్, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఆగస్టు 22న కనీసం ఒక పనికి భూమి పూజ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన దివ్యాంగుల కుటుంబాలను గుర్తించి వారిని సన్మానించాలన్నారు. గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్, పారిశుద్య కార్మికులను గుర్తించి సమావేశంలో వారిని సన్మానించాలని తెలిపారు. అలాగే గ్రామంలో స్వచ్ఛందంగా చెట్లు పెంపకంలో పాల్గొని ఇతరుల భాగస్వామ్యతో పచ్చదనాన్ని పెంపొందిం చడానికి తోడ్పాటు అందించిన వ్యక్తులను, కుటుంబాలను గుర్తించాలని వారిని కూడా సన్మానించాలని సూచించారు. నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాలు పెంచే పనులను చేపట్టిన లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా సన్మానం చేయాలన్నారు. ఫలవనాలు - వనమహోత్సవం కింద ఈత మొక్కలు, తాడిచెట్లు మరియు పండ్ల తోటలు పెంపకం లాంటి పనులను చేపట్టాలన్నారు. గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి,పీ డి ఆర్డిఓ మేన శ్రీను, తదితర అధికారులు పాల్గొన్నారు



# సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ

ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్‌ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్‌ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి. అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.

## ఉత్తమ ఓపెనర్‌గా ఇద్దరిలో ఎవరు?

సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్ కోసం భారత జట్టును మంగళవారం ప్రకటించారు. గిల్ చాలా కాలం తర్వాత టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. తిరిగి రావడంతో పాటు గిల్ ను జట్టుకు వైస్ కెప్టెన్ గా కూడా నియమించారు. అదే సమయంలో, భారత జట్టు తరఫున చాలా కాలంగా ఓపెనింగ్ చేస్తున్న సంజు శాంసన్ పేరు కూడా జట్టులో ఉంది. గిల్ తిరిగి వచ్చిన తర్వాత, శాంసన్‌ను ఓపెనింగ్ స్థానం తప్పించి వేరే డౌన్‌లో పంపిస్తారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో గణాంకాల ప్రకారం చూస్తే, టీ20 ఇంటర్నేషనల్ లో ఎవరు ఉత్తమ ఓపెనర్ గా నిలిచారో గత గణంకాలను ఓసారి చూద్దాం. గిల్ ఇప్పటివరకు భారత్ తరఫున 21 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో గిల్ 30.42 సగటుతో 578 పరుగులు చేశాడు. గిల్ స్ట్రైక్ రేట్ టీ20లో 139.28గా ఉంది. గిల్ ఇప్పటివరకు 3 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. గిల్ అత్యధిక స్కోరు 126 పరుగులు. గత కొంతకాలంగా సామ్సన్ టీ20 జట్టులో భారత్ తరఫున ఓపెనింగ్ చేస్తున్నాడు. శాంసన్ ఇప్పటివరకు భారత్ తరఫున 17 టీ20 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ చేశాడు. ఈ సమయంలో శాంసన్ 32.63 సగటుతో 522 పరుగులు చేశాడు. శాంసన్ 178.77 స్ట్రైక్ రేట్ ను కలిగి ఉన్నాడు. అదే సమయంలో శాంసన్ మూడు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సాధించాడు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంసన్ ఓపెనింగ్ స్థానాన్ని కోల్పోవచ్చుని ఊహాగానాలకు తెరలేపారు. అగర్కర్ మాట్లాడుతూ, "గిల్, జైస్వాల్ అందుబాటులో లేనందున శాంసన్ ఓపెనింగ్ చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయడానికి గిల్, శాంసన్ ఇద్దరూ మంచి ఆప్షన్‌లు. దుబాయ్ చేరుకున్న తర్వాత కెప్టెన్, కోచ్ నిర్ణయం తీసుకుంటారు." అని అన్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. భారత జట్టు తన తొలి మ్యాచ్ ను సెప్టెంబర్ 10న ఆడనుంది. అక్కడ యూఏఈతో తలపడనుంది.

2025 ఆసియా కప్ కోసం భారత జట్టు– సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకు సింగ్.

# పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

### పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం

### కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం






పాకిస్థాన్‌తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీలో భాగంగా పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్‌లో భారత్‌ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్–పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్‌లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్‌లో భాగంగా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్– పాకిస్థాన్ మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్– పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్–పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్–పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్? కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

# సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన ?

## అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్‌మార్చిన బీసీసీఐ



టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్, హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు. ఈ కమిటీలోనూ బీసీసీఐ మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి. 2023 జూన్‌లో టీమ్ ?ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా మాజీ పేసర్ అజిత్ అగార్కర్ బాధ్యతలను చేపట్టారు. నాటి నుంచి భారత జట్టు విజయాల్లో, సమయోచితంగా టీమ్‌ను కూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్‌ను, 2025 సంవత్సరం ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్?ఇండియా గెల్చుకుంది. అంతకు ముందు 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమ్?ఇండియాను ఫైనల్‌కు చేర్చడంలోనూ చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌దే ముఖ్య భూమిక. టీమ్?ఇండియ టెస్ట్ జట్టు కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు, భారత టీ20 టీమ్ కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు ఇవ్వాలనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోవడంలోనూ ప్రధాన పాత్ర అగార్కర్‌దే. విరాట్ కొహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌ల రిటైర్‌మెంట్ ప్రభావం పడకుండా టీమ్?ఇండియాను అగార్కర్ చాలా నేర్పుతో కూర్చారు. దీన్ని బీసీసీఐ గుర్తించింది. ప్రస్తుతం కొహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డేల్లో ఆడుతుండగా, అశ్విన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పాడు.

# ముంబై కెప్టెన్సీకి రహానే గుడ్ బై..

ఒకవైపు భారత క్రికెట్ జట్టులో కొత్త మార్పులు జరుగుతున్నాయి, ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లోనూ అదే జరుగుతోంది. అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేశాడు. అయితే అతను ముంబై జట్టు కోసం ఆడటం కొనసాగిస్తానని కూడా స్పష్టం చేశాడు. అతనితోపాటు, చెతేశ్వర్ పుజారా కూడా రాబోయే దేశవాళీ సీజన్‌లో అందుబాటులో ఉంటాడు. ఇప్పుడు ఒక యువ ఆటగాడికి జట్టును అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందని రహానే భావిస్తున్నాడు. ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. కొత్త రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. అంతకుముందు అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేస్తూ,"ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం. దానితో ఛాంపియన్‌షిప్ గెలవడం గౌరవంగా భావిస్తున్నాను. కొత్త సీజన్ సమీపిస్తున్నందున, ఇప్పుడు కొత్త కెప్టెన్‌ను సిద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను. అందుకే కెప్టెన్‌గా కొనసాగకూడదని నిర్ణయించుకున్నాను." అని అన్నాడు. అంతేకాకుండా, తాను ఆటగాడిగా ముంబై తరపున ఆడటం కొనసాగిస్తానని, వచ్చే సీజన్‌లో ఆడటానికి ఆసక్తిగా ఉన్నానని అజింక్య రహానే చెప్పాడు. అజింక్య రహానే 70 మ్యాచ్‌లలో ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించాడు, మరోవైపు, అతను తన 18 సంవత్సరాల దేశవాళీ కెరీర్‌లో ముంబై తరపున 186 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. క్రికెట్‌బజ్ ప్రకారం, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ,"పుజారా రాబోయే రంజీ సీజన్‌లో ఆడటానికి ఆసక్తి చూపించాడు. ఇది మాకు మంచి వార్త, ఎందుకంటే అతని అనుభవం జట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుజారా భారతదేశం తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడని, జూన్ 2023 తర్వాత అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కలేదు. ఇటీవల, చెతేశ్వర్ పుజారాను సెలెక్టర్లు దిలీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో ఎంపిక చేయలేదు. దీనికి కారణం చెబుతూ, సెలెక్టర్లు యువ జట్టును తయారు చేయాలనుకుంటున్నామని చెప్పారు. రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభమవుతుంది, ఇక్కడ మొదటి మ్యాచ్‌లో సౌరాష్ట్ర కర్ణాటకతో తలపడుతుంది.



# ఒలింపిక్స్ కోసం బిడ్ వేయండి


## భారత్‌కు ఆస్ట్రేలియా మద్దతు

2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ బిడ్ వేయడానికి సిద్ధమవుతుండగా, ఆ దిశగా ఆస్ట్రేలియా తమ మద్దతును ప్రకటించింది. అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారత్ ఈ మహా క్రీడా సమరాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో భారత్‌కు కావాల్సిన సహకారం అందించేందుకు తాము ముందుంటామని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు. భారీ క్రీడా సమరాల నిర్వహణలో మాకు విస్తృత అనుభవం ఉంది. భారత్‌తో భాగస్వామ్యం కలగాలని కోరుకుంటున్నాం. ఆస్ట్రేలియా ఇప్పటికే 2032 ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతోంది. భారత్ కూడా కామన్వెల్త్, ఆసియా గేమ్స్, ఒలింపిక్స్ నిర్వహణపై అడుగులు వేస్తుండటం సంతోషకరం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. కాబట్టి భారత్‌కు ఈ మహా ఈవెంట్‌ను నిర్వహించడంలో పెద్ద అడ్డంకులు ఉండవు" అని ఆయన అన్నారు. ఆస్ట్రేలియా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. 1956లో మెల్‌బోర్న్‌లో, 2000లో సిడ్నీలో పోటీలు జరిగాయి. ఇక 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా 1982, 2006, 2018లో కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ అనుభవంతో భారత్‌కు కావాల్సిన సాయం అందిస్తామని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. భారత్ బిడ్‌కు ఆస్ట్రేలియా ఇచ్చిన ఈ మద్దతు, ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

# మరోమారు విశ్వంభర వాయిదా

## వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ- విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ- ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పకొచ్చారు.మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.





# పూజాకు ఆ ఒక్క డోర్ మూసుకు పోయిందా..!

టాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసిన పూజా హెగ్డే ఇప్పుడు ఆఫర్ల కోసం వెతుక్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా తెలుగులో ఈమెకు అసలు ఆఫర్లే లేవు. హిందీ, తమిళ్‌లో ఒకటి రెండు సినిమా ఆఫర్లు వస్తున్నా అవి పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేక పోతున్నాయి. ఈ ఏడాదిలో ఈమె నటించిన దేవ, రెట్రో సినిమాలు వచ్చాయి. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అయితే రజనీకాంత్ కూలీ సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ పూజా హెగ్డేకు అప్పుడే ఆఫర్లు కనుమరుగు కావడం ఆమె అభిమానులకు తీవ్రంగా నిరుత్సాహం కలిగిస్తున్నాయి. ముందు ముందు అయినా పూజా హెగ్డే టాలీవుడ్‌లో బిజీ అవుతుంది అనుకున్న అభిమానులకు మళ్లీ మళ్లీ నిరాశే మిగులుతుంది. తమిళ్, హిందీలో సినిమాలు చేస్తున్న పూజా హెగ్డేకు దాదాపు మూడు ఏళ్ల తర్వాత తెలుగు ఆఫర్ దక్కింది. దుల్కర్ సల్మాన్ హీరోగా తెలుగు నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో రూపొందుతున్న సినిమాకు గాను పూజా హెగ్డేను ఎంపిక చేసినట్లుగా వార్తలు వచ్చాయి. తెలుగు సినిమా, పైగా దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో పూజా హెగ్డే కెరీర్ మళ్లీ ఊపందుకుంటుందని అంతా భావించారు. కానీ మొత్తం తారుమారు అయింది. అభిమానుల అంచనాలు తలకిందులు అయ్యాయి. ఇప్పటి వరకు ఆ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. పైగా ఇదే సినిమాలో శృతి హాసన్ నటిస్తుందనే వార్తలు వస్తున్నాయి. స్వయంగా శృతి హాసన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దుల్కర్ సల్మాన్ హీరోగా రూపొందుతున్న సినిమాలో తాను నటిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నెలకుడిటి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. ఇది ఒక ప్రేమ కథ సినిమా అంటున్నారు. ప్రేమ కథలో తెలుగు ప్రేక్షకులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు, అన్ని భాషల ప్రేక్షకులను మెప్పించే విధంగా యాక్షన్, డ్రామా ఉంటుందని అంటున్నారు. ఇలాంటి ఒక మంచి సినిమాలో పూజా హెగ్డే నటిస్తే ఖచ్చితంగా తెలుగులో మరిన్ని సినిమాల్లో చేసే అవకాశం దక్కి ఉండేది. కానీ ఇప్పుడు పూజా హెగ్డేకు ఈ సినిమా ఆఫర్ మిస్ కావడంతో చాలా మంది అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పూజా హెగ్డే ను తప్పించారా లేదంటే ఇద్దరు హీరోయిన్స్ ఈ సినిమాలో ఉంటారా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పూజాకు తెలుగులో ఈ ఒక్క డోర్ ఉంది. అది కూడా మూసుకు పోతే టాలీవుడ్‌లో ఆమె సినిమాలు చేయడం సాధ్యం కాకపోవచ్చు.



# బ్రహ్మ ఉలి వేసి చెక్కాడా?

అవును.. ఇక్కడ అందాల ఆడ బొమ్మను ఇలా చూడగానే, సాక్షాత్తూ సృష్టికర్త బ్రహ్మ ఉలి వేసి చెక్కాడా? అనిపించక మానదు. అంత అందంగా కనిపిస్తోంది జాన్వీకపూర్. బాలీవుడ్ స్టైల్ ఐకాన్ లలోనే యూనిక్ స్టైల్ తో దూసుకుపోతున్న జాన్వీ కపూర్ దుస్తుల ఎంపిక ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తూనే ఉంటుంది. జాన్వీ ప్రతి ఎంపిక యువతరం దృష్టిని ఆకర్షిస్తుంది. ఇప్పుడు అతిలోక సుందరి గారాల తనయ అందమైన ఫ్లోరల్ ఫ్రాక్‌లో ఎంతో అందంగా తనను తాను ప్రెజెంట్ చేసుకుంది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో జాన్వీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. ఇది చిట్టి పొట్టి మిడీ డ్రెస్ కాదు. ప్రత్యేకంగా డిజైన్ చేసిన అందమైన ఫ్రాక్. దీనిని ధరించి స్టూడియోలో జాన్వీ చిరునవ్వులు చిందిస్తూ ఫోజులిచ్చిన తీరు ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే, జాన్వీకపూర్ ప్రస్తుతం హిందీ-తెలుగు పరిశ్రమల్లో బిజీ కథానాయిక. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న క్రీడా నేపథ్య చిత్రం %-%పెద్ది%-%లో కథానాయికగా నటిస్తోంది. ఇందులో విలేజీ అమ్మాయిగా జాన్వీ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కనిపించనుంది. మరోవైపు బాలీవుడ్ లో పరమ్ సుందరి త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. సిద్ధార్థ్ మల్హోత్రా ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించాడు. ఇటీవలే పరమ్ సుందరి ట్రైలర్ విడుదలై వెబ్ లో దూసుకెళ్లింది. కొన్ని విమర్శలు వచ్చినా జాన్వీలోని ఈజ్, సిద్ధార్థ్ తో లవ్వాయణం, రొమాన్స్ ఈ సినిమా ఫలితాన్ని కాపాడతాయనే భావిస్తున్నారు.

# హోటల్‌కు రమ్మన్న రాజకీయ నాయకుడు

## మళయాల నటి ఆన్ జార్జ్ సంచలన ఆరోపణలు



మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ- నివేదిక తర్వాత పలువురు తారలు తమకు ఎదురైన అనుభవాలను ఒక్కొక్కటికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి , మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓ యువ రాజకీయ నాయకుడిపై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ ఆరోపణలు చేసింది. అయి-ంతే, ఆ యువ నాయకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మంకూటిల్‌గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ వివిధ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం.

### జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్.

**సూర్యాపేట ఆగస్టు21( సమయం న్యూస్).:** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో 2025- 27 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సులలో ప్రవేశానికై అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 28 లోగా ఆయా కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కొరారు.

అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలు యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, 4.0 ఇండస్ట్రీ మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . ఇంతకుముందు ఎప్పుడు లేనటువంటి అత్యాధునిక మిషనరీ తో ఈ అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఈ ఏటీసీలలో ప్రవేశం పొందిన అభ్యర్థులు అత్యాధునిక మిషన్లపై పై పని చేస్తూనే పని నేర్చుకోవచ్చని, అనంతరం ఉద్యోగాలు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి కోర్సులను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన ఐటిఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్ లు గా మారాయని, మౌలిక వసతులతో ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారంతో, అలాగే ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో వీటిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు . ఆయా కోర్సుల వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్స్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని , ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ లో 40 సీట్లు , ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ కోర్సులో 20 సీట్లు , వర్చువల్ అనాలసిస్ మరియు డిజైనర్ కోర్సు లో 24 సీట్లు , సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ కోర్సులో 24 సీట్లు , మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులో 24 సీట్లు ఖాళీ ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పై పోస్టులలో ప్రవేశం పొందేందుకు అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, ఎస్ ఎస్ సి మార్కుల జాబితా,ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్,(టిసి) ఆధార్ ,కులం ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, మొబైల్ నెంబర్ తో పాటు, ఈ-మెయిల్ అడ్రస్ ను తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ వెల్లడించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన జిల్లాకు చెందిన, ఆసక్తి ఉన్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 28 లోగా వెబ్ సైట్ https://iti.telangana.gov.in ద్వారా పంపించాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9441993390 లేదా 8919234137 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండల నాయకులు నాయకులు



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** వరంగల్ జిల్లాలో పర్వతగిరి అన్నారం మామనూర్ జక్కులుద్దీన్ శివనగర్ పలు గ్రామాలలో మృతుల కుటుంబాలను పరామర్శించి మనో ధైర్యలను కల్పించిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వీరి వెంట PACS ఛైర్మెన్ యం మనోజ్ గౌడ్ BRS మండల పార్టీ అధ్యక్షులు మరియు మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ షబ్బీర్ ఆలీ మాజీ ఎంపీటీసీ మాడ్గుల రాజు మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వర్ రావు ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు దుర్గరావు బుర్ర యాకయ్య బాషు మియా పాషా ప్రవీణ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి ఆగస్టు21( సమయం న్యూస్).:** జాతీయ వృద్ధుల దినోత్సవం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు ది గ్రేస్ వృద్ధాశ్రమం, సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు గారు తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. 2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క థీమ్ " సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం ", మన సమాజంలోని వృద్ధుల దృక్పథాలు, అనుభవాలు మరియు జ్ఞానాన్ని గుర్తించడం మరియు విస్తరించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందిఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు, వృద్ధులు, ది గ్రేస్ వృద్ధాశ్రమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగ సంఘ అధ్యక్షులుగా గడ్డం జ్ఞానేశ్వర్ ఎన్నిక.

● జిల్లా కలెక్టర్ ను మర్యాదా పూర్వకంగా కలిసిన సంఘ నేతలు.



**భూపాల పల్లి అగస్ట్21( సమయం న్యూస్).:** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులను, జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గడ్డం గ్యానేశ్వర్, రాష్ట్ర సహాధ్యక్షులు దాస్య నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర కోశాధికారి ధనరాజ్ ల అధ్వర్యంలో ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించిన ఎన్నికలలోజయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బండారి శంకరయ్య, సహా అధ్యక్షులుగా అల్లెన్ విజయ్, ప్రధాన కార్యదర్శిగా గోపిరెడ్డి విజయ్ కుమార్, కోశాదికారిగా సి. హెచ్. పవన్ సాయి లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిందని రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షులు దాస్య నాయక్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గం యొక్క ప్రొసీడింగ్ కాపీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు అందజేశారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై అవగాహన

● మరియు నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమము

**సంగారెడ్డి ఆగస్టు21( సమయం న్యూస్).:** మహిళా శిశు వికాలంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై వోక్సన్ యూనివర్సిటీ , కంకోల్,విద్యార్థినీ విద్యార్థులకు గురువారం అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య, సెక్రటరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మాట్లాడుతూ ...NDPS చట్టం పై అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాల సరపరా ముఠాలు ప్రధానంగా విద్యార్థుల నే లక్ష్యంగా చేస్తూ వారిని మాదకద్రవ్యాలకు అలవాటు చేసి వారి ద్వారానే మాదకద్రవ్యాల సరపరా చేస్తున్నారని, విద్యార్థులు వాటి కోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలితా కుమారి గారు మాట్లాడుతూ... విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వము "మిషన్ పరివర్తన" కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు. ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" హెల్ప్ లైన్ నెం.14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు మరియు విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వోక్సన్ యూనివర్సిటీ డైరెక్టర్ శశికాంత్, ఉపాధ్యాయ యూనివర్సిటీ డీన్ అన్నం నేని శ్రీలత, శ్రీధర్ డైరెక్టర్ అండ్ సెక్యూరిటీ, కాంకోల్ మెడికల్ ఆఫీసర్ రాణి, ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, జగదీశ్వర్ పోలీస్ అధికారి , మహిళా జిల్లా సాధికారత సమాన్వయకర్త పల్లవి,మరియు మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పెన్షన్, జీపీఎఫ్ అదాలత్

**హనుమకొండ ఆగస్ట్21( సమయం న్యూస్) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ శుక్రవారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు పెన్షన్, జీపీఎఫ్ అదాలత్, పెన్షన్, జీపీ ఎఫ్ కేసులు, ఖాతాలకు సంబందించిన సమస్యలను చర్చించడానికి, పరిష్కరించడానికి వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యలు పరిష్కారం

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

● ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్ కు రావాల్సిన అవసరం లేదు

● భూ సమస్యల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఆగస్టు 21( సమయం న్యూస్) :** భూ భారతి పోర్టల్ లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులు అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని కొన్ని మాడ్యూల్స్ లో పరిష్కారంఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు .వాటిలో

1. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్
2. భూ విస్తీర్ణ సవరణ
3. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్
4. పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణ
5. పెండింగ్ మ్యూటేషన్
6. పెండింగ్ సక్సేషన్
7. నాలా
8. కోర్ట్ కేసు పిపిబి మరియు
9. నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుట వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పి ఎం ఆవాస యోజన సర్వే పనులు ఆన్ లైన్ లో ఈనెల చివర వరకు పూర్తి చేయండి.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయ శంకర్ భూపాల పల్లి.ఆగస్టు21( సమయం న్యూస్). :** జిల్లాలో పిఎం అవాస్ యోజన సర్వే పనులను ఈ నెలాఖరు లోపు పూర్తిచేసి ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి గృహ నిర్మాణ, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 55,444 ఇండ్లు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 3,359 ఇండ్లు మాత్రమే సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే పనులను వేగవంతం చేసి ప్రతిరోజూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని సర్వే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రతి రోజు సర్వే నివేదికలు తనకు అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపిడీవోలు సర్వే పూర్తి చేయడాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని తెలిపారు. కాటారం డివిజన్ లో చాలా నత్తనడకన జరుగుతున్నదని వేగం పెంచాలని ఆదేశించారు. వేగం పెంచేందుకు ఎంపిడీవోలకు అదనపు లాగిన్స్ కూడా ఇచ్చామని, డ్రైవ్ చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మయూరి హాస్పిటల్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభం



**పటాన్ చెరు, ఆగస్టు 21,(సమయంన్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం జిహెచ్ఎంసి డివిజన్లో నూతనంగా స్థాపించబడిన మయూరి హాస్పిటల్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవం గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గోదావరి అంజిరెడ్డి, మాదిరి పృథ్వీరాజ్ లు హాజరయ్యారు. నిర్వహకులు గోదావరి అంజిరెడ్డి ,పృథ్వీరాజ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, సమాజానికి అవసరమైన వైద్య సౌకర్యాలను అందించే దిశగా యువత ముందుకు రావడం ఎంతో సంతోషకరమని, ఇలాంటి ఆధునిక ఆసుపత్రుల వల్ల స్థానిక ప్రజలకు సమయానికి వైద్య సాహాయం అందుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. "యువత సమాజానికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా మరింత మంది ప్రేరణ పొందాలని" పృథ్వీరాజ్ గారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు, స్థానిక ప్రజలు, వైద్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 8,13 తేదీలలో నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు

● సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు

● రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్ చెరు

● పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



**పటాన్ చెరు, ఆగస్టు 21,(సమయం న్యూస్) :** సెప్టెంబర్ 8, 13 తేదీలలో పటాన్ చెరు నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పటాన్ చెరు పట్టణం వేదికగా నిలువబోతోందని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యా అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పీఈటీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పటాన్ చెరు కేంద్రంగా నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను గౌరవిస్తూ గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన ప్రభుత్వ పాఠశాలల, సెప్టెంబర్ 13వ తేదీన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించే విధంగా గురు పూజోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటాన్ చేరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ఉద్యమ ఉపాధ్యాయుని ఎంపిక చేసి సన్మానించబోతున్నట్లు తెలిపారు. సమాజ గతిని నిర్ణయించడంలో గురువుల పాత్ర మరువలేనిదని అన్నారు. నవ సమాజ రూపకల్పనలో గురువులు మరింత కీలక పాత్ర పోషించాలని అన్నారు. సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడా పోటీలు,సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో పాటు. ప్రతి మండలానికి క్రీడల నిర్వహణ కోసం 30 వేల రూపాయల చొప్పున సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్ చెరు నుఎంపిక చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి కి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు,. ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరిపడా యూరియా ఉంది

### సమయానికి ఫర్టిలైజర్ షాప్ లు తెరవాలి

### రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం ఆగస్టు20( సమయం న్యూస్). :** వానాకాలం పంటకు సరిపడ యూరియా ఉందని... రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం నెల్లుట్ల, లింగాల ఘనపూర్ మండలంలోని ఆగ్రోస్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను, రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు ఎక్కువ రద్దీ కాకుండా.. ఉదయాన్నే షాప్ లను తెరవాలని...రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని.. రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వారి సిబ్బంది పాల్గొన్నారు

# పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలసిన క్రైమ్స్ డీసీపీ




**హన్మకొండ ఆగస్టు20( సమయం న్యూస్). :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం నూతన డిసిపి గా పదవి బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. కమిషనరేట్ పరిధిలో చోరీలను నియంత్రించడంతో పాటు పెండింగ్ కేసుల్లో పట్టుకొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ నూతన డీసీపీకి పలు సూచనలు చేశారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు కృషి చేయాలి.

### ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4314.88 కోట్ల రుణాలు మంజూరు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీం నగర్ ఆగస్టు20( సమయం న్యూస్).: వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధనలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. 4314.88 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 1591.41 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1186.38 కోట్లు, విద్యా రుణాలకు రూ.3.38 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.57.24 కోట్లు, స్వయం సహాయక సంఘాల రుణాలు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 1218.47 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 30.06.2025 వరకు 32.12 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జూలై 1వ తేదీ నుండి జన సురక్ష శిబిరాలు కరీంనగర్ జిల్లాలో ప్రతిగ్రామంలో నిర్వహిస్తున్నారని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ప్రతి ఒక్కరు స్కీమ్‌లలో చేరాలని సూచించారు. జిల్లాలోని సుమారు 2800 మంది మున్సిపల్ కార్మికులు మల్టీపర్పస్ వర్కర్లను ఈ బీమా లో చేర్పించామని తెలిపారు. రో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకులో సమర్పించి రీ కేవైసీ చేసుకోవాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులు వయోవృద్ధులకు ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరికి ఖాతాలు ప్రారంభించేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారుర్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్.బి.ఐ అధికారి తాన్య, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న

# జిల్లాలోని (9) షాపుల లైసెన్సులు రద్దు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల




**మహబూబా బాద్ ఆగస్టు20( సమయం న్యూస్). :** జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు,

జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు,

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు జమ చేయకుంటే వాహనం సీజ్

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్లివ్యక్తిగత
- వాహనాలపై పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లు
- వాహనదారులు చెల్లించని పక్షంలో వాహనాన్ని సీజ్ చేస్తామని
- వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు హెచ్చరించారు.




**హనుమ కొండ ఆగస్టు20( సమసుం న్యూస్).:** ఈ పెండింగ్ చలాన్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ కొరదార్ఝా లిపిస్తూ ఓ ప్రకటన చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోజు,రోజుకి పెరిగిపోతున్న వాహనాల సంఖ్యతో పాటు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికమవడంతో పోలీసులు తీసుకుంటున్న చర్యలను అతిక్రమించి వాహనదారులు వాహనాలను నడుపతున్నారు. దీనితో పోలీసులు ట్రాఫిక్ నిబందనలు అతిక్రమించిన వాహనదారులపై ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో పోలీసులు ట్రాఫిక్ జరిమానాలు విధించడం జరుగుతోంది. విధించిన ట్రాఫిక్ జరిమానాలను సైతం వాహనదారులు సకాలంలో జరిమానాలను చెల్లించకుండా అలసత్వం వహించడం ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,27,194 వాహనలపై మొత్తం 11,71,094 చలాన్లు పెండిరంగ్‌లో వుందగా, వీటి మొత్తం సూమారు 33 కోట్ల 28 లక్షల రూపాయల్లో మొత్తం వాహనదారులు చెల్లించాల్సి వుంది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో 3,35,450 చలాన్లు, కాజీపేట ట్రాఫిక్ పరిధిలో 3,60,423, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 2,73,770 చలాన్లు పెండింగ్‌లో వున్నాయి. మిగితా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మె-ంత్తం2,01,451 చలాన్లు పెండింగ్ వున్నాయని. ప్రసుత్తం జరిమానాలు చెల్లించని వాహనాల సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ కంప్యూటర్ డాటా బెస్‌లో నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పెండిరగ్ ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేసేందుకుగాను ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక తనీఖీలు నిర్వహించడం జరుగుతుందని. పోలీసుల తనిఖీ సమయాల్లో పెండిరగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు జమచేయాల్సి వుంటుందని. ఇకపై ఎవరైన పెండిరగ్ చలాన్లు చెల్లించకుండా రోడ్లపై వస్తే ప్రస్తుతం నగరంలో అన్ని కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైషన్ కెమెరాల అధారంగా వాహనదారుడు ప్రయాణించే మార్గంలోని పోలీస్ ట్యాబ్‌లకు సమచారం వెళ్ళడం ద్వారా పోలీసులు మీ వాహానాలను రొడ్డుపై నిలిపివేసి జరిమానాలు క్లియర్ చేయడం జరుగుతుందని లేని పక్షంలో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించడం జరుగుతుందని, కావున వాహనదారులు తమ వాహనాలపై వున్న ట్రాఫిక్ జరిమానాలను త్వరితగతంగా చెల్లించాలని పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు.

# చెత్త తరలింపు వాహనాల సమాచారం నమోదు చేయాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- రాంపూర్ డంపు యార్డులో క్షేత్ర స్థాయిలో పరిశీలన...
- అగ్రిమెంట్ ప్రకారం పనులు పూర్తయితే చెల్లింపులు....





**వరంగల్ ఆగస్టు20( సమయం న్యూస్) :** చెత్త తరలింపు వాహనాల సమాచారం నమోదు జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా పరిధి రాంపూర్ లో గల డంప్ యార్డ్ ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్వహిస్తున్న తీరును పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ డంపు యార్డులో లెగసి వ్యర్థాల కోసం చేసిన పనుల నిర్ధారణ, బిల్లుల చెల్లింపులు వాస్తవ స్థితి గతులను తెలుసుకోవడం కోసం కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించారు. అగ్రిమెంట్ ప్రకారం పనులు జరిగాయా? అని స్మార్ట్ సిటీ ప్రతినిధులను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులకు తగు సూచనలు చేసిన కమిషనర్ మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. డంప్ యార్డ్ కు చెత్తను తరలించే వాహనాలకు చెత్త తో కూడిన వాహనాల బరువు (నెట్ వెయిట్) చెత్త వేసిన తర్వాత వచ్చే బరువు (లాస్ వెయిట్) వచ్చే విధంగా ఏర్పాటు ఉండాలని, ఏ వాహనము ఎన్ని ట్రిప్పులు వేస్తుందో నమోదు చేసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లను ఆదేశించారు. చెత్త తరలింపు కోసం నిర్వహిస్తున్న పలు వాహనాల లాగ్ బుక్ లను పరిశీలించిన కమిషనర్ సరిగా వివరాలు నమోదు చేయని డ్రైవర్ ల పై చర్యలు తీసుకోవాలని ప్రత్యమ్యాయం గా మనకు డంప్ యార్డ్ లేనందున మనం క్లీన్ చేసిన 17 ఎకరాల స్థలంలో 5 ఎకరాలు ఫ్రెష్ డంప్ కు వినియోగించుకోవాలని మిగతా స్థలాన్ని ప్రాసెసింగ్ కోసం ఉపయోగించాలని స్మార్ట్ సిటీ ప్రతినిధులను కమిషనర్ ఆదేశించారు. సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ డి ఈ రవి కిరణ్ ఏ ఈ లు రామన్న సంతోష్ కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.